ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts


సంపుటి - 02 సంచిక -208 | పేజీలు - 12 | వెల - 03/- | గురువారం 6 నవంబర్ 2025

# కొత్తగా 2 జిల్లాలు?

## మదనపల్లె, మార్కాపురం

## స్పష్టత దిశగా మంత్రివర్గ ఉపసంఘం





- పలు మండలాల 'జిల్లాలు' మార్పు
- పాలనా సౌలభ్యం, చిరకాల డిమాండ్ల పరిశీలన
- ఉపసంఘంలో రెవెన్యూ శాఖ ప్రజెంటేషన్
- డివిజన్లపై మరింత స్పష్టత రావాలన్న మంత్రులు
- మరోసారి సమావేశమవుతాం: మంత్రి అనగాని
- ప్రతిపాదిత జిల్లాలు.. వాటి పరిధిలోకొచ్చే రెవెన్యూ డివిజన్లు

**అమరావతి,నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):**కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖలు స్పష్టత నిచ్చాయి. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఉన్న మార్కాపురం, చిత్తూరు జిల్లాలోని మదనపల్లెను కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేయాలనే అభిప్రాయానికి వచ్చాయి. జిల్లాలు, డివిజన్ల పునర్వ్యవస్థీకరణపై బుధవారం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం మరోసారి సమావేశమైందిమిగతాది 2లో...

# భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసింది.

- ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ప్రపంచ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు
- జట్టు సభ్యులకు తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన ప్రధానమంత్రి
- 'నమో' అని సంతకం చేసిన జెర్సీ ప్రధానికి బహూకరణ



వన్డే ప్రపంచ కప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం సాయంత్రం తన నివాసంలో ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన జట్టు సభ్యులను అభినందించారు. వరుసగా మూడు ఓటముల తర్వాత భారత జట్టు అద్భుతమైన పునరాగమనం చేసిందని ఆయన కొనియాడారు.మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. ప్రపంచ కప్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'నమో' అని సంతకం చేసిన టీమిండియా జెర్సీని ప్రధానికి మహిళా జట్టు బహూకరించింది.2017 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ చివరి వరకు పోరాడి ఓడింది. నాడు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని భారత జట్టు ప్రధానిని కలిసింది. ఈ విషయాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. అనంతరం మోదీకి ప్రపంచ కప్‌ను అందించారు.



## తెలంగాణ సరిహద్దు సమీపంలో

# కాల్పుల మోత...

## ముగ్గురు మావోయిస్టుల మృతి

- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్
- కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న బలగాలు
- జనవరి నుంచి ఇప్పటివరకు 477 మంది మావోయిస్టుల హతం
- ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వెల్లడి

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

## సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు

## ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు

**హైదరాబాద్/అమరావతినవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు



# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం - పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

## తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష

**అమరావతి,నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):**
ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కి పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో మిగతాది 2లో...



## ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ

# సమర్థిస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా?

- రాహుల్ గాంధీ ఓటు చోరీ విమర్శలు.. కౌంటర్ ఇచ్చిన ఎన్నికల సంఘం
- హర్యానాలో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపణలు
- హర్యానా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నుంచి అభ్యంతరాలు రాలేదని వెల్లడి




# అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి?

- హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు ఉండకూడదో చెప్పాలి
- నేను మొదట సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తినన్న రేవంత్ రెడ్డి
- మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శ

**షేక్‌పేట,నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):** అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేటలోమిగతా 2లో...



# బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్
- ఉదయం 7నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్

**పాట్నా,,నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):** బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది.
నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లోమిగతాది 2లో...



# బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా తొలి విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లాలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహువా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరపున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు. కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు. కాగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

(మొదటి పేజీ తరువాయి)

. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు.



మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం - పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

**అమరావతి,నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):**
ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# కొత్తగా 2జిల్లాలు! మదనపల్లె, మార్కాపురం

(మొదటి పేజీ తరువాయి).

ఇప్పటిదాకా వచ్చిన ప్రతిపాదనలు, వాటిలోని సాధ్యాసాధ్యాలు, శాఖాపరమైన సూచనలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ(ఇన్‌చార్జి) జి.సాయిప్రసాద్ ప్రజంటేషన్ ఇచ్చారు. దీని ప్రకారం... కొత్తగా రెండు జిల్లాలు, ఏడు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను పరిశీలించారు. దీని ప్రకారం... పీలేరు, మదనపల్లె రెవెన్యూ డివిజన్లతో 'మదనపల్లె జిల్లా'ను ఏర్పాటు చేసే అవకాశముంది. ఇందులో మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలు ఉండే అవకాశముంది. మదనపల్లె రాష్ట్రంలోనే అతిపెద్ద డివిజన్. కొత్తగా పీలేరును కూడా డివిజన్‌గా చేయాలన్న ప్రతిపాదన రెవెన్యూశాఖ నుంచే వచ్చింది. పలమనేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలు,




చిత్తూరు డివిజన్‌లోని కొన్ని మండలాలతో కొత్తగా మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో సదుం, సోమల, చౌడేపల్లె, పుంగనూరు, రొంపిచర్ల, పులిచెర్ల మండలాలు ఉండనున్నాయి. మదనపల్లెలోని 11 మండలాలు ఎలాగూ ఉంటాయి. ఇక రాయచోటి డివిజన్‌లోని 4 మండలాలను (పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె) కొత్త జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. మొత్తంగా ప్రతిపాదిత మదనపల్లె డివిజన్‌లో 28 మండలాలు ఉంటాయి.

'మార్కాపురం జిల్లా' ఇలా...

మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా 'మార్కాపురం జిల్లా' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో... గిద్దలూరు రెవెన్యూ డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తారు. మార్కాపురం జిల్లాలో 21 మండలాలు ఉండనున్నాయి. ఒకప్పుడు కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలో భాగంగా ఉండేది. జగన్ హయాంలో దీనిని నెల్లూరులో కలిపేశారు. ఇప్పుడు... మళ్లీ కందుకూరు డివిజన్‌లోని ఐదు మండలాలను (కందుకూరు, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు, ఓలేటివారిపాలెం)లను ప్రకాశంలో కలపాలని ప్రతిపాదించారు.

## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత...

**నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):**
ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.
వివరాల్లోకి వెళితే... అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి.ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారికంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు.
ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందినవారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.
2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ చేశారు. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని విమర్శించారు. నియోజకవర్గంలో రూ. 400 కోట్లతో అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు.హైదరాబాద్ నగరంలో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. కిషన్ రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తాను మొదట సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తినని అన్నారు. కొడంగల్‌లో తాను మూడుసార్లు గెలవడంలో మైనారిటీల సహకారం ఉందని వెల్లడించారు.
ఇరవై నెలల కాంగ్రెస్ పాలనలో మైనారిటీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరూ ఒకటే అన్నారు. ముస్లింలను బీఆర్‌ఎస్ మోసం చేస్తోందని అన్నారు. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటేనని అన్నారు.

## ఎస్ఐఆర్‌ను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా?

**నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):**
ఓట్ల చోరీ అంశంపై 'హైడ్రోజన్ బాంబు' పేరిట కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించగా, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిస్పందించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 25 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, బ్రెజిల్ మోడల్‌కు కూడా ఇక్కడ ఓటు ఉందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఈసీ స్పందించింది.
రాహుల్ గాంధీ ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? చెప్పాలని ఈసీ ప్రశ్నించింది. గత ఏడాది హర్యానాలో ఎన్నికలు జరిగాయని, వాటికి ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని తెలిపింది. పోలింగ్ స్టేషన్‌లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది.

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే పక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

# పీఎంజేవీకే పనుల కోసం రూ.203.69 కోట్లు విడుదల

**రాష్ట్రంలో మైనారిటీల వికాసానికి "జన్ వికాస్" ద్వారా విస్తృత మౌలిక వసతులు**

**చంద్రబాబు నాయకత్వంలో కేంద్ర పథకాల సమర్ధ వినియోగం**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**నంద్యాలనవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస కార్యక్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పాటు, తదితర వాటి పూర్తికి రూ. 203.69 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివృద్ధి, సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతృత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్దంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025-2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడం తో విస్తృత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

# చేతివాటంతో డీలర్లు రేషన్ బియ్యం దందా

**డీలర్లు ప్లాస్టిక్ బకెట్ లతో తూకం నిర్వహణ**

**ప్రతి లబ్ధిదారుని వాటాలో తక్కువ పంపిణీ**

**తక్కువ తూకంతో వాపోతున్న లబ్ధిదారులు**

**మత్తు వదలని పౌరసరఫరాల అధికారులు**

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్):** ప్రతి నెల స్టోర్ డీలర్ల నుంచి రేషన్ బియ్యాన్ని తీసుకునే లబ్ధిదారులకు 10 కిలోల కు గాను 8 కిలోలే వేస్తున్నారు. ఒకే కుటుంబంలో ఐదు మంది వ్యక్తులు గాను 25 కేజీల రేషన్ బియ్యం డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంది అయితే ఇచ్చిన 25 కేజీలలో దాదాపు మూడు నాలుగు కిలోల బియ్యాన్ని డీలర్లు చేతివటం చూపిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు నష్టపోతున్నారు. ఎవరికి చెప్పుకోలేక లబ్ధిదారులు అయోమయంలో పడి ఉన్నారు. మరికొన్నిచోట్ల రేషన్ బియ్యం సంచులను అడ్డంగా పెట్టి
లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసే క్రమంలో డీలర్లు తూకం మిషన్ స్కేల్ ను లబ్ధిదారులకు కనిపించకుండా రేషన్ బియ్యాన్ని అందజేస్తున్నారు.
కనీసం లబ్ధిదారులు ఎన్ని కేజీలు తీసుకుంటున్నామని అవగాహన కూడా లేకుండా ఉన్నారు. తూకం స్కేల్ మరుగునబెట్టి డీలర్లు లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని ఇస్తున్నారు. బహిరంగంగా లబ్ధిదారులకు అందజేయాల్సిన స్టోర్ డీలర్లు తూకం స్కేళ్లను మరుగునబెట్టి రేషన్ బియ్యం అందజేయడం ఎంతవరకు సమంజసం. లబ్ధిదారులు
బియ్యం ఇస్తే చాలు తీసుకుపోదాం అనే క్రమంలో ఉన్నారు తప్ప. తూకం స్కేలను మరుగునబెట్టి వేయకూడదని బహిరంగంగా మాట్లాడే నాటుడే కూటమి ప్రభుత్వంలో కరువయ్యారు. దీంతో స్టోర్ డీలర్లు విచ్చలవిడిగా చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీంతో పోగేసిన రేషన్ బియ్యాన్ని తిరిగి స్టోర్ డీలర్లు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు. వీటితో స్టోర్ డీలర్లు సొమ్ము చేసుకుని భారీగా లబ్ధి పొందుతున్నారు.

### కూటమి ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయం

ప్రభుత్వం పేరు సంక్షేమమే ధ్యేయంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ పెట్టి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఊదరగొట్టి వెళ్లిపోయారు. మరి ఒక్క అనంతపురం అర్బన్ లోనే ఇంత దారుణంగా లబ్ధిదారులను మోసం చేస్తూ స్టోర్ డీలర్లు కొంతమంది రేషన్ బియ్యం దందా మాఫియా కొనసాగిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో 50 డివిజన్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది. వీటిని ప్రశ్నించే నాథుడే లేడు.
మరి అర్బన్ నియోజకవర్గంలో ఇంత జరుగుతున్న ప్రభుత్వ అధికారులు నిద్ర మత్తు వదలడం లేదు.
ప్రజా ప్రతినిధులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.
దీంతో లబ్ధిదారులు అధిక సంఖ్యలో నష్టపోతున్నారు.
అంతేకాక స్టోర్లో లబ్ధిదారులకు అందజేయాల్సిన రాగులు, జొన్నలు, చక్కెర నిత్యవసర సరుకులు అందజేయాల్సి ఉండగా కేవలం బియ్యం మాత్రమే డీలర్లు అందజేసి చేతులు దులుపుకుంటున్నారు. నిత్యవసర సరుకులను లబ్ధిదారులకు అందజేయాల్సిన డీలర్లు చేతివాటం కొనసాగిస్తున్నారు. తిరిగి వాటిని స్టోర్ డీలర్లు బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత దందా ఒక్క నియోజకవర్గంలోనే జరుగుతున్న కూడా
అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టూర్ డీలర్లు రెచ్చిపోతూ లబ్ధిదారులకు అందజేసిన నిత్యవసర సరుకులతో పాటు... సన్న భయాన్ని బ్లాక్ మార్కెట్ కు విచ్చలవిడిగా తరలిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక్క అర్బన్ నియోజకవర్గంలో ఇంత టెన్త్ జరుగుతున్న కూడా పౌర సరఫరాల శాఖ అధికారులు మామూళ్ల మత్తులోనే మునిగి తేలుతున్నారు. మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు మత్తు వదలడం లేదు. దీంతో అర్బన్ నియోజకవర్గంలో అదేచ్ఛగా రేషన్ బియ్యం దందా కొనసాగుతోంది.

### మామూళ్ల మత్తులోనే పౌరసావరపరాల అధికారులు

అర్బన్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందజేయాల్సిన రేషన్ బియ్యాన్ని... స్టోర్ డీలర్లు తూకం స్కేల్లపై బకెట్లను పెట్టి తూకం వేసి లబ్ధిదారులకు అందజేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు



అధిక సంఖ్యలో నష్టపోతున్నప్పటికీ పౌరసరఫరాల శాఖ అధికారులు మామూళ్ల మత్తులోనే మునిగి తేలుతున్నారు. విధులను సక్రమంగా నిర్వర్తించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ... మామూళ్ల వసూళ్లలో మునిగిపోయారే తప్ప .... ప్రజా సంక్షేమం కోసం కాదనేది
తేట తెల్లమవుతుంది. నగరంలో వివిధ రేషన్ దుకాణాలలో
భారీ ఎత్తున ఇదే తంతు కొనసాగుతోంది. వీటిని నియంత్రించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.
ఏ రేషన్ దుకాణాలలో ఏమి అక్రమాలు జరిగిన మాకేమీ అన్నట్లు చూసి చూడనట్లు అధికారులు ఉన్నారు. విధులను నిర్వర్తిస్తున్నాం జీతం వస్తే చాలు ఎక్కడ ఏమి జరిగినా మాకేం సంబంధం అన్నట్లు అధికారులు వ్యవహరిస్తుండడం గమనార్హం.

### బకెట్లతో రేషన్ బియ్యం పంపిణీ

రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని కొంతమంది రేషన్ డీలర్లు అక్రమాచనేతయంగా పనిచేస్తున్నారు. పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాలను తుంగలోకి తొక్కి వ్యవహరిస్తున్నారు. అంటే రేషన్ డీలర్లు అందజేస్తున్న ముడుపులకు పౌర సంబంధాల శాఖ అధికారులు అమ్ముడుపోయారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తూకం స్కేల్లపై బకెట్లను పెట్టి లబ్ధిదారులకు ప్రజా పంపిణీ బియ్యాన్ని ఇస్తున్నారు. చేతివాటం ప్రదర్శిస్తూ లబ్ధిదారుల బియ్యాన్ని పోగేసుకుని బ్లాక్ మార్కెట్లకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో రేషన్ డీలర్లు అధికంగా లబ్ధి పొందుతున్నారు. ఇంత తంతు జరుగుతున్నా పౌరసరఫరాల అధికారులు, తహసిల్దార్, డిటిసిలు తదితర సిబ్బంది నిద్ర ' మత్తు' వదలకుండా ఉన్నారు. నగరంలో ఒక్క రేషన్ దుకాణంలోనే కాక మొత్తం 50 డివిజన్లో ఇదే తంతు కొనసాగుతోంది. ఇంత జరుగుతున్నా కూడా విధి నిర్వహణలో అధికారులు అలసత్వం వీడలేకున్నారు.దీంతో లబ్ధిదారులు అధిక సంఖ్యలో నష్టపోతున్నారు.
వీటిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ దుకాణాలపై తనిఖీలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

### కలెక్టర్ సారూ.... ఓసారి ఇటు చూడరూ..

లబ్ధిదారులకు అందజేయాల్సిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కొంతమంది రేషన్ డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తూ అక్రమార్జిన ధ్యేయంగా తమ రేషన్ దుకాణాలను నిర్వహిస్తున్నారు. నగరంలో రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు అందించాల్సిన బియ్యాన్ని బకెట్లలో నింపి అందజేస్తున్నారు. నగరంలో ఏ రేషన్ దుకాణాలలో చూసిన ఇదే తంతు కొనసాగుతోంది. విధులు నిర్వర్తించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రేషన్ డీలర్లతో అధికారులు కుమ్మక్కైనట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నగరంలో ఏ రేషన్ దుకాణాలను చూసినా కూడా బకెట్లలో బియ్యాన్ని నింపి లబ్ధిదారులకు అందజేస్తున్న దృశ్యం కనబడుతుంది. మరి తహసిల్దార్, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ కళ్ళకు గంతులు కట్టుకొని నగరంలో ప్రయాణం చేస్తున్నారా... లబ్ధిదారులకు ఇంత నష్టం జరుగుతున్నా కూడా చూసి చూడనట్లు ఉంటారా..
బాధ్యతగా వ్యవహరించాల్సిన ఉన్నత అధికారులే తమ విధులను మరిచారా.. స్టోర్ డీలర్లు లబ్ధిదారులకు చేస్తున్న మోసాన్ని ఎండగడతారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

### పౌర సంబంధాల అధికారులను వివరణ కోరగా :

రేషన్ దుకాణాలలో జరిగే అక్రమాలు మా దృష్టికి వచ్చాయన్నారు. వాటిని నియంత్రించాలని ఉద్దేశంతో మంగళవారం రాత్రి గుల్జార్ పేట్ లో తనిఖీలు చేపట్టి వాటిలో అక్రమాలు తేలిన వారిపై చర్యలు తీసుకున్నామన్నారు. కొన్నిచోట్ల స్టోర్ డీలర్లు
పౌర సంబంధాల శాఖ ఆదేశాలను తూచా తప్పకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఉదయం 8 గంటల నుంచి స్టోర్ డీలర్లు మధ్యాహ్నం 2 రెండు గంటల వరకు రేషన్ బియ్యాన్ని అందజేయాలన్నారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు లబ్ధిదారులకు రేషన్ పంపిణీ జరగాలన్నారు. నెలలో ఒకటో తారీకు నుంచి 15వ తారీఖు వరకు ప్రజా పంపిణీ రేషన్ బియ్యాన్ని డీలర్లు అందజేయాలని తెలిపారు. అందులో భాగంగా స్టోర్ డీలర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇలా కొద్ది రోజులు మాత్రమే రేషన్ బియ్యం ఇచ్చి కంప్లీట్ చేసినవారు ఉన్నారన్నారు. కొన్ని దుకాణాలలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చి తీసుకున్న లబ్ధిదారుల వివరాలను స్టోర్ డీలర్లు తాసిల్దారులకు అందజేయాలని తెలిపారు. స్టోర్ డీలర్లు లబ్ధిదారులకు అందజేసి రేషన్ మిగులు బియ్యాన్ని
తహసిల్దార్లకు తెలిపి వాటిని నమోదు చేసి సంబంధిత పౌరు సరఫరాల అధికారులకు రిపోర్టును రాతపూర్వకంగా తెలుపుతున్నారన్నారు. ఎవరైనా స్టోర్ డీలర్లు పౌరసరఫరాల సంబంధిత అధికారుల ఆదేశాలను బేఖాతాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యార్థుల్లో చైతన్యం**






**అనంతపురం క్రైమ్, నవంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్):** కళ్యాణదుర్గంలో సైబర్ నేరాలు- అనర్థాలపై పోలీసులు అవగాహన చేపట్టారు. బుధవారం కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో "సురక్ష" ఎల్.ఈ.డి డిస్ప్లే బొలేరో వాహనాన్ని పాఠశాలల వద్దకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారావీడియోలు చూయిస్తూ ప్రజలు, విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు ... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

**మత్తు రహిత సమాజ నిర్మాణం:**

ఈగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం నగరంలోని శ్రీ సాయి నర్సింగ్ కళాశాలలో డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఎన్ డి పి ఎస్ చట్టం (1985) లోని ముఖ్య నిబంధనలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టం గురించి అవగాహన కల్పించడంతో పాటు, ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, ఈగల్ సోషల్ మీడియా కివ్ ఆర్ కోడ్ ద్వారా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా అందించవచ్చని వివరించారు. మత్తు పదార్థాలపై యువతలో అవగాహన పెంపొందించి, మత్తు రహిత సమాజ నిర్మాణం వైపు అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ అనంతపురం సబ్ ఇన్‌స్పెక్టర్ బి. హనుమంతు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి పూజల్లో జడ్పీ చైర్ పర్సన్



**అనంతపురం సాంస్కృతికం, నవంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా నగరంలో ప్రముఖ శివాలయాలు కిటకిట లాడుతున్నాయి. చెరువు కట్టపై కొలువై ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. అందులో భాగంగా బుధవారం"కార్తీక పౌర్ణమి" పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక చెరువుకట్ట కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని, ఆ పరమ శివుని ఆశీసులు అందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్

**గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు)**

**జిల్లా పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా -ఏవో నాగరాజుకి వినతిపత్రం అందజేత**





**అనంతపురం ప్రతినిధి,నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్):** బకాయి పడిన వేతనాలు సమస్యల పరిష్కారం కోసం ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా డిపిఓ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున కార్మికులు ధర్నా చేపట్టారు. అంతకు మునుపు స్థానిక రుద్రంపేట బైపాస్ నుంచి ర్యాలీగా జిల్లా డిపిఓ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం కఆర్మికులు డిపిఓ కార్యాలయం వద్ద బైఠాయించారు. నినాదాలు చేశారు. గ్రామపంచాయతీ జిల్లా నాయకులు భాషా అధ్యక్షతన గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గోపాల్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, మున్సిపల్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 575 గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలియజేశారు. అందులో భాగంగా నిత్యం పంచాయతీలో పరిశుభ్రంగా ఉండడానికి గ్రామపంచాయతీ కార్మికులే కీలకమని, రోడ్లు కాలువలు, వీధి దీపాలు, నీటి సరఫరా, ఇంటి గుత్తలు ఇలా పలు రకాలుగా పనులు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి కార్మికులు పాటుపడుతున్నారన్నారు. నెలలు తరబడి జీతాలు చెల్లించకుండా, కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, జీతాలు అడిగితే పంచాయతీలలో ఆదాయం లేదంటున్నారని వారు మండిపడ్డారు. అనంతపురం రూరల్ పంచాయతీ మూడు నెలలు, ఆత్మకూరు, బుక్కరాయసముద్రం, మూడు నెలలు, రుద్రంపేట రెండు నెలలు, వజ్రకరూరు ఏడు నెలలు ఇలా అనేక పంచాయతీలో వేతనాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం తీసుకోవాల్సిన పోస్ట్ శాంక్షన్ లు సంవత్సరాల తరబడి పెండింగ్ ఉన్నాయని, పోస్ట్ శాంక్షన్ లో కార్మికుల పేర్లు కనబరచడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పెరుగుతున్న ధరలకు అనుగునంగా జీతాలు కూడా పెంచాలని, మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనే, గ్రామపంచాయతీ కార్మికులు కూడా చేస్తున్నారని వారికి చెల్లిస్తున్న మాదిరి రూ.21 వేలు గ్రామపంచాయతీ కార్మికులకు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పంచాయతీలతో సంబంధం లేకుండా నేరుగా జీతాలు ఇస్తున్నారని... ఇక్కడ కూడా అదే రకంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ,సౌకర్యం కల్పించి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. కార్మికుల పైన అధికారులు, ప్రజాప్రతినిధుల వేధింపులు అపాలని, వీటన్నిటి సమస్యల పరిష్కారం కోసం అధికారుల, కార్మిక నాయకులతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఏవో నాగరాజు, జిల్లా డిపిఓ అందుబాటులో లేనందువల్ల ఫోన్లో మాట్లాడి ఈనెల 14న జాయింట్ సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించుకుందామని తెలిపారన్నారు. అనంతరం ఏవో నాగరాజు గారికి వినతిపత్రం అందజేసి ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు, మధు, నాగేంద్ర, పెద్దన్న, మూర్తి,వేణు, వీరాంజి, శ్రీనివాసులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి

# ముఖ్యఅతిథిగా పౌర సరఫరాల శాఖ మంత్రి

**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్)**

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మదనపల్లె ఏయంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించిన జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,ఏయంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్....మదనపల్లె ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కోరుతూ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మదనపల్లె ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ ఆహ్వానం పలికారు. ఈనెల 13 వ తేదీన మదనపల్లె టమోటా మార్కెట్లో పాలకమండలి ప్రమాణ



స్వీకారోత్సవం జరుగునున్న నేపద్యంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేయాలని బుధవారం జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి తోకలిసి శివరామ్ రాయల్ ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా దుశ్శాలువాలు కప్పి, సన్మానించి ఏయంసి పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం పలికారు.ప్రమాణ స్వీకారం అనంతరం మదనపల్లె, తంబళ్లపల్లె,పీలేరు,పుంగనూరు జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం పైన చర్చలు జరిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మదనపల్లె టౌన్ అధ్యక్షులు జగదీష్,రూరల్ అధ్యక్షుడు గ్రానైట్ బాబు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో కార్తీకపౌర్ణమిని దృష్టిలో ఉంచుకొని

# పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

**జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలన**

**పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలు భక్తులు తప్పనిసరిగా పాటించాలి.**

**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్**





**నంద్యాల క్రైం, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మరియు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వివిధ ప్రాంతాలలోని భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్న ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు శ్రీశైలం నందు పర్యటించి కార్తీక పౌర్ణమి సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని,అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముఖ్యమైన కూడళ్ళలో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతోపాటు సూచికలు (సైన్ బొర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగింది. పాతాలగంగా మెట్ల మార్గం తదితర ప్రదేశాలను తెల్పిన ప్రాంతాలను స్వయంగా సందర్శించి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఆదేశాలలో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబందిత అదికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. భక్తులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఇవి వారి రక్షణ, భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. భక్తులు వారితోపాటు వారి పిల్లలను పుణ్యస్నానాలు ఆచరించడానికి తీసుకుని వచ్చినప్పుడు వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ, ఆనందంగా, ఆహ్లాదకరంగా పుణ్య స్నానాలు ఆచరించి సురక్షితంగా మీ గమ్యస్థానాలను చేరుకోవాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ గారు సంబంధిత ఇన్స్పెక్టర్ ప్రసాదరావు పాల్గొన్నారు.


## మహానంది ఓంకార పుణ్యక్షేత్రంలో

# కార్తీకపౌర్ణమికి బందోబస్తు

**ఏర్పాట్ల పరిశీలించిన నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీఎం.జావళి**

**కేనేరులో పుణ్యస్నానాలు ఆచరించు ప్రదేశాలలో భక్తులు అప్రమతంగా ఉండాలి**

**పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలు భక్తులు తప్పనిసరిగా పాటించాలి**



**నంద్యాల క్రైం, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** శివాలయాలలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన పోలీసులతో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలతో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి మహానంది పుణ్యక్షేత్రంలో పర్యటించి భక్తుల భద్రత కొరకు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీఎం. జావళి బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓంకారం, మహానంది పుణ్యక్షేత్రాలను సందర్శించి కార్తీకపౌర్ణమి సంధర్భంగా సాయంత్రం జరుగబోవు కోటిదీపోత్సవం, జ్యాలతోరణం కార్యక్రమానికి సంబందించిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి క్యూలైన్లు,పంచలింగాల వద్ద ఏర్పాట్లు, విరాలకేంద్రం,కోనేరు పరిసర ప్రాంతాలు జ్యాలతోరణం జరుగు పదేశం మొదలగు ప్రాంతాలలో బందోబస్తూ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం మరియు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని సంబందిత అదికారులను ఆదేశించారు. పుణ్య స్నానాలను ఆచరించడానికి విచ్చేసే భక్తులు, యువకులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. కోనేరువద్ద చిన్న పిల్లలపై వారి తల్లిదండుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. పోలీసులు సూచించే సూచనలు, హెచ్చరికలు ప్రజల రక్షణ, భద్రత కొరకేనని గ్రహించాలి. ఈ కార్యక్రమంలో తాలూకా రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, బండిఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్, మహానంది సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# వెంకటాపురం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### -ఏఓ శివ శంకర్





**ఎమ్మిగనూరు, నవంబర్, 5,(రిప బ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు మరియు సర్దార్ పురం (వెంకటాపురం) పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏ ఓ శివ శంకర్ నిర్వహించారు ఇందులో భాగంగా రైతులకు భూమాత రక్షణ కమిటీ గురించి వివరించడమైనది ఇందులో ముఖ్యంగా రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడటం విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం దీనివల్ల భూమి మరియు వాతావరణం కాలుష్యం అవ్వడమే కాకుండా దిగుబడి చాలా వరకు తగ్గిపోతుంది మరియు విలేజ్ కమిటీలో ఎవరెవరు సభ్యులు ఉంటారు వాటి గురించి వివరించి ఇక్కడ గ్రూపులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, ప్రతి గ్రామంలో భూమాత రక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది మరియు రబీలో వేసి వ్యవసాయ పంటలకు సలహాలు సూచనలు ఇవ్వడం అనేది ఇందులో భాగంగా ఖరీఫ్ లో వేసిన ప్రతి పంటకు కేంద్ర ప్రభుత్వం వారు సిసిఐ మద్దతు ధరతో రూ. 8100/–కొనుగోలు చేస్తున్నారు కావున రైతులందరూ ముందుగా మీ రైతు సేవ కేంద్రాలలోకి వెళ్లి సీఎం ఆప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత కపాస్ యాప్ లో మీరు కావలసిన తేదీని మరియు జిన్నింగ్ మిల్లును సెలెక్ట్ చేసుకుని కంప్లీట్ చేసుకుంటే మీరు సెలెక్ట్ చేసిన తేదీకి స్లాట్ బుకింగ్ అవుతుంది మరియు రైతు మొబైల్ కి మెసేజ్ వస్తుంది, కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలిఈ కార్యక్రమానికి ఏఈవోలు నరసింహ,వినోద్ గ్రామ సభ్యులు మరియు రైతులు ఎంపీఈవో వెంకటేష్ పాల్గొన్నారు..

# ఎమ్మిగనూరు లో 12వ తేది న ప్రజాదర్బార్



**ఎమ్మిగనూరు, నవంబర్, 5,(రిపబ్లిక్ న్యూస్):** 1). ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కల్యాణమండపంలో 12-11-2025న గురువారం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహం 2.30 గంటల వరకు ప్రజాదర్బారు కార్యక్రమం ఉంటుంది. 2). ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలు, మొదట వారి సమస్యను నమోదీకరణ విభాగం వద్ద నమోదు చేసుకొని టోకెన్ తీసుకోవాలి. దీనికి సంబంధించి ఈ క్రింది వివరాలతో రావాలి. వినతిపత్రము. ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఫోన్ నెంబర్%జ%. సమస్యకు సంబంధించిన వివరాల జిరాక్స్ లేదా వాటి నకిలీలు3). ఈ నమోదు ప్రక్రియ పూర్తయ్యాక అర్జీ యొక్క రశీదు పత్రం తీసుకోవాలి. 4). ఈ రశీదు పత్రం మరియు మీ సమస్యకు సంబంధించిన వివరాల జిరాక్స్ జతపరిచి మీ టోకెన్ క్రమసంఖ్య ప్రకారంగా వచ్చి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ని కలవాలి. 5). ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు మీ సమస్యను పరిశీలించి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తారు. అవకాశాన్ని ఎమ్మిగనూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాము.

# 669 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేత

**రూ. 1 కోటి 20 లక్షల విలువైన మొబైల్స్**

**-కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**జిల్లా పోలీసు కార్యాలయంలో మూడో మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం**










**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)** జిల్లా సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 669 మొబైల్ ఫోన్లను (రూ. 1 కోటి 20 లక్షల విలువ) బాధితులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరేడ్ మైదానంలో మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

ఇది ఈ ఏడాది మూడోసారి నిర్వహిస్తున్న మొబైల్ రికవరీ మేళా, అన్నారు. ప్రజలు రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జాతరలు, ఉత్సవాలు వంటి ప్రదేశాలలో ఫోన్లు కోల్పోతున్నారు. కర్నూలు పోలీసు వెబ్‌సైట్ **http://Kurnoolpolice.in/mobiletheft** ద్వారా తమ ఫోన్ %×వీజు×% వివరాలు నమోదు చేస్తే, రికవరీకి పోలీసులు కృషి చేస్తారు. ఈ సేవ ఉచితం, ఎటువంటి రుసుము ఉండదు, అని తెలిపారు. మొబైల్ ఫోన్ మన జీవితంలో భాగమైందని, దానిలోని పర్సనల్ డేటా, బ్యాంకింగ్ సమాచారం, ఫోటోలు, చదువుకోడానికి యాప్స్ వంటి విలువైన సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**రికవరీలో ప్రతిభ కనబరిచిన పోలీసులు**

కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన శేఖర్ బాబు 96 మొబైల్స్

ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన నాగరాజు 30 మొబైల్స్

ఈస్వీ పోలీస్ స్టేషన్‌కు చెందిన రామచంద్ర 16 మొబైల్స్

ఈ ముగ్గురిని జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.

**బాధితుల అభిప్రాయాలు**

రికవరీ అయిన మొబైల్స్‌ను పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

**మాధవ రెడ్డి (పెద్దమార్కెట్, కర్నూలు)** నా ఫోన్ కర్నూలు బస్టాండ్లో పోయింది, కర్నాటకలో రికవరీ కావడం చాలా ఆనందంగా ఉంది.

**రామకృష్ణ (కర్నూలు)** విశ్వభారతి హాస్పిటల్ వద్ద పోయిన నా ఫోన్, ఆత్మకూరు (నంద్యాల)లో దొరికింది.

**శాంతకుమారి (కర్నూలు)** వావిలాల స్విమ్మింగ్ పూల్ వద్ద మా అబ్బాయి ఫోన్ పోయింది. కోడుమూరు లో దొరకడం సంతోషం.

**హారిక (వెంకటరమణ కాలనీ)** నా ఫోన్ మహారాష్ట్రలో రికవరీ అయింది.

**మహేష్ (బి.తాండ్రపాడు)** హైదరాబాద్‌లో నా మొబైల్ దొరకడం సంతోషంగా ఉంది. అన్నారు

కార్యక్రమంలో పాల్గొన్నవారు

డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, నాగరాజారావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ సీఐ వేణుగోపాల్, సైబర్ టెక్నికల్ టీమ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులకోసం టికెట్లు అమ్ముకునే పార్టీ టిడిపి కాదు : మంత్రి టీజీ భారత్

**టిడిపి పార్టీకి కానీ టీజీ కుటుంబానికి కానీ అలాంటి అవసరం లేదు**



**కర్నూలు ( ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)** తెలుగుదేశం పార్టీకి కానీ, టీజీ కుటుంబానికి కానీ డబ్బులకోసం టికెట్లు అమ్ముకోవాల్సిన అవసరం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భారత్ స్పష్టం చేశారు.

కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు ఇస్తేనే టికెట్లు ఇస్తారన్న పుకార్లపై ఆయన ఘాటుగా స్పందించారు. "ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎవ్వరూ నమ్మొద్దు, అని మంత్రి హెచ్చరించారు.

ప్రజల్లో విశ్వాసం సాధించిన, వార్డుల్లో సమస్యలను పరిష్కరించిన వారికే టికెట్లు కేటాయిస్తామన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే నాలుగు%-%ఐదు సార్లు పార్టీలో జరిగిన సమావేశాల్లో స్పష్టంగా చెప్పినట్లు తెలిపారు. టికెట్లు కేటాయించే ముందు సర్వేలు నిర్వహిస్తాం. అందులో ప్రజాదరణలో ముందున్న వారికే టికెట్ ఇస్తాం. టికెట్‌కు అర్హత డబ్బు కాదు ప్రజల మనసు గెలుచుకున్నవారే అర్హులు," అని మంత్రి టీజీ భారత్ పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాల వెనుక కొందరు గందరగోళం సృష్టించాలనే ఉద్దేశం ఉందని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారం, వార్డుల అభివృద్ధిపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

# కర్నూలు నుండి రాజధాని అమరావతికి ప్రత్యేక రైళ్లు నడపాలి

**ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)** కర్నూలు నగరం నుండి రాష్ట్ర రాజధాని అమరావతికి ప్రత్యేక రైళ్లు నడపాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ లు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాడు నాగరాజు కి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎంపీ బస్తిపాడు నాగరాజును కలిసి వారు సమర్పించిన వినతిపత్రంలో,కర్నూలు పట్టణం రాజధాని నుండి దూరంగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బస్సు ప్రయాణం ఘాట్ రోడ్ల మార్గం గుండా సాగుతుండటంతో ప్రమాదకరంగా మారిందని, ముఖ్యంగా వర్షాకాలంలో శ్రీశైలం ఘాట్ ప్రాంతంలో రోడ్లు దెబ్బతిని వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో కర్నూలు నుండి ప్రతిరోజూ రాజధాని విజయవాడ దిశగా రెండు రైళ్లు ఉదయం ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్, రాత్రి 8 గంటలకు ఎక్స్‌ప్రెస్ రైలు నడిపేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఎంపీ ని కోరారు. కర్నూలు జిల్లా ఓర్వకల్ ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని బతుకన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం

**కర్నూలు నియోజకవర్గంలో 60 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన అన్ని పార్టీల ఏకగ్రీవ ఆమోదం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, అందరికీ చేరువగా ఉండే విధంగా అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 258 పోలింగ్ కేంద్రాలకు అదనంగా 60 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. గత ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, ఓటర్ల ఇబ్బందులను తగ్గించే విధంగా ఒక్కో బూత్‌లో గరిష్ఠంగా 1,200 మంది ఓటర్లకే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. అధికారులు, బీఎల్వోలు సంయుక్తంగా చేసిన పరిశీలనలో 60 నూతన పోలింగ్ బూత్‌లు, 11 కేంద్రాల పేర్ల మార్పులు, 25 కేంద్రాల లొకేషన్ మార్పులు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించగా, సంబంధిత వివరాలను ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు ఆర్వో తెలిపారు.

అదే విధంగా 18 ఏళ్లు పూర్తయిన వారు ఫారం%-%6 ద్వారా కొత్త ఓటరు దరఖాస్తు చేసుకోవాలని, మరణించిన వారి తొలగింపుకు ఫారం%-%7, సవరణల కోసం ఫారం%-%8 వినియోగించాలని సూచించారు.

ఓటరు వివరాలను తనిఖీ చేసుకోవడానికి **https://ceoandhra.nic.in** వెబ్‌సైట్ లేదా %జు=ూ చీజు% ద్వారా పరిశీలించవచ్చని తెలిపారు. స్థానిక బీఎల్వోలను సంప్రదించవచ్చని కూడా సూచించారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవి కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట విద్యార్థి వెంకటేష్ మాక్ అసెంబ్లీకి ఎంపిక

### : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అభినందనలు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన నకిరకంటి వీరబాబు కుమారుడు వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వ హిస్తున్న భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యాడు. వెంకటేష్ వత్సవాయి గ్రామం లోని ఎంజెపి ఏపీ బీసీడబ్ల్యూ ఆర్ బాయ్స్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులను అభినం దించేందుకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంకటేష్‌ని తన నివాసంలో ఆహ్వానించి, శాలువా కప్పి అభినందించారు. ఆయన పేర్కొన్నది, మాక్ అసెంబ్లీ లో నియోజకవర్గ సమస్యల్ని ధైర్యంగా ప్రస్తావించి ప్రజల పక్షాన వాదించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు, బార్ అసోసియేషన్ మాజీఅధ్యక్షులు, పాఠశాల హెచ్‌ఎం మరియు టీచర్లు తదితరులుపాల్గొన్నారు. వెంకటేష్ ఈ ఎంపికతో మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడం కోసం ఈ ప్రయత్నం ఎంతో ముఖ్యమని భావిస్తున్నాడు. ఈ సమాచారం జగ్గయ్యపేట గ్రామీణ విద్యార్థి ప్రతిభకు ఉజ్వల ఉదాహరణగా నిలుస్తుంది, అలాగే స్థానిక నాయకుల ప్రోత్సాహాన్ని సూచిస్తుంది

## తిరుమలగిరి గ్రామంలో రూ.1 కోటి విలువైన కొత్త బీటీ రోడ్ శుభారంభం



**ఎన్టీఆర్ జిల్లా తిరుమలగిరి నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయ తీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామం నుంచి గోపినేనిపాలెం ఆర్ అండ్ బి రోడ్ వరకు కొత్త బీటీ రోడ్ నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఈ పనికి సుమారు రూ.1 కోటి డి యమ్ ఎఫ్ టి నిధులు ఉపయో గించారు. ఈ బీటీ రోడ్ శుభారం భాన్ని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సంయుక్తంగా జరిపారు. తిరుమలగిరి గ్రామ అభివృద్ధి దిశగా ఈ సరికొత్త రహదారి రవాణా సౌకర్యాలను మెరుగు పరుస్తుందని, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ నుండి తాజా అవకాశాలు తెస్తుందని మాట్లాడారు. గ్రామంలో వసతులు, విద్య, ఆరోగ్యం తదితర రంగాల్లో అధికారులు కృషి చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాక రాజకీయ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ లపై విశ్వాసాన్ని ప్రకటించి, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం మరింత పని చేస్తుందనే ఆశ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యగా హాజరయ్యారు.

### గురునానక్ జయంతి ఘనంగా జరుపుకుందని,

## ఆధ్యాత్మిక సోదరత్వం, సమానత్వం ప్రేరణగావివరాలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలో గురునానక్ జయంతిని గౌరవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వీరాస్వామిన్, గరిమిడి సురేష్, ఎస్.కే.నాగులమీరా, పెర్నా నాగకృష్ణ, దుగ్గిదేవి గోపి తదితర నాయకులు పాల్గొన్నారు. గురునానక్ సత్యం, సమానత్వం, ధర్మపు భావనలను సోదరత్వంతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక జ్ఞానం అందజేసి, సమాజంలో సాంఘిక సమాన త్వాన్ని పెంపొందించింది.

## జగ్గయ్యపేటలో ఫుడ్ కోర్ట్ "ఈట్ స్ట్రీట్" ఏర్పాటు

### ఎమ్మెల్యే తాతయ్య రంగారావు మున్సిపల్ అధికారులతో సమీక్ష



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట చెరువు బజార్ రోడ్డులో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తో కలిసి కొత్త ఫుడ్ కోర్ట్ "ఈట్ స్ట్రీట్" స్థలాన్ని పరిశీలించారు. ఈ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుతో స్థానిక వీధి వ్యాపారులు, చిన్న వ్యాపా రులకు వ్యాపారాభివృద్ధికి పెద్ద అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. MEPMA సహకారంతో వీధి వ్యాపారులు రుణాలు పొందడానికి అర్హత కలిగే అవకాశం ఉనుంది. ఫుడ్ కోర్ట్ ద్వారా ఆ ప్రాంత అభివృద్ధి, పట్టణంలో వ్యాపారావకాశాలు పెరుగుతాయి. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగా పురం మాట్లాడుతూ, యువత, మహిళలకు నూతన వ్యాపార అవకాశాల కల్పనలో ఇది కీలకమని చెప్పారు. MEPMA PD పి.మురళీకృష్ణ ప్రసాద్ వివరాల ప్రకారం, వీధి వ్యాపారు లకు రుణాలు, శిక్షణ, సహాయా న్ని అందించడం వారి లక్ష్యం. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, MEPMA ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఇది జగ్గయ్యపేటకు కొత్త వ్యాపార చైతన్యం మరియు పట్టణాభివృద్ధికి దోహదపడనున్న సంకేతం.

## జీవ ఎరువులతో భూమాతకు రక్ష -కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యంపై కలుగు తున్న ప్రతికూల ప్రభావాలపై రైతులకు అవగాహన కల్పించి, జీవ ఎరువుల (బయో ఫెర్టిలైజర్స్) వినియోగాన్ని విస్తృ తంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారు లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా భూమాత రక్షణ కమిటీ సమా వేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ తెలిపారు: "నేల ఆరోగ్యాన్ని కాపాడడం, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'భూమాత రక్షణ కార్యక్రమం' (%వీశేష్ట్రవతీ ఋుతేష్ట్ర ౹ాతీశేవ౹ఱశీఅ ౹ాతీశీష్ట్రఱుఎఎవ%) ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద జిల్లా, సబ్ డివిజన్, గ్రామ స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి, రసాయన ఎరువుల వినియోగం పై పర్యవేక్షణ చేపట్టాలి," అని అన్నారు. 12వ తేదీ నాటికి కమిటీల ఏర్పాటు పూర్తి చేసి, గ్రామ సభలు నిర్వహించాలని ఆమె సూచించారు. గ్రామాల వారీగా ఎరువుల వినియోగాన్ని పరిశీలించి, రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రసాయన ఎరువు లకు ప్రత్యామ్నాయంగా జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిం చాలి, డ్రోన్లు ఉన్న గ్రామాల్లో లిక్విడ్ యూరియా/నానో యూరియా వినియోగించాలని సూచించారు. అలాగే, ఎరువుల దుర్వినియోగాన్ని నివారించేం దుకు కమిటీలు నియమిత పర్యటనలు నిర్వహించి, గతంలో కేసులు నమోదైన గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల్లో పర్యవేక్షణ బలోపేతంచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, పోలీస్ అధికారి తిరు మలేశ్వర రెడ్డి, సహకార శాఖ అధికారి త్రినాథ్, ప్రోగ్రాం కోఆర్డి నేటర్ రవి కిషోర్, ఏడిఏ అనిత, అలాగే ఎరువుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీలకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పరికరాల పంపిణీ

- మంత్రి ఎస్.సవిత

**చైర్మన్లు, డైరెక్టర్ల సలహాలు పరిగణనలోకి తీసుకుంటాం**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

- మంత్రి సూచన





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు బీసీలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఆదరణ 3.0 పథకం ద్వారా ఆధునిక పనిముట్లు, పరికరాలు అందజేస్తామని చెప్పారు.
గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మూడు రోజుల వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లుపాల్గొన్నారు.
మంత్రి సవిత మాట్లాడుతూ, "చైర్మన్లు, డైరెక్టర్ల సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 అమలు చేస్తాం. కూటమి ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యతనిస్తూ వారిని పాలనలో భాగస్వామ్యం చేస్తోంది," అని తెలిపారు.
అలాగే కూల్, చేతివృత్తిదారు లకు ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా 17 మంది చైర్మన్లు, డైరెక్టర్లతో సమావేశాలు జరిపి పథకం అమలుపై వివరాలు సేకరించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారని ఆమె వివరించారు. "మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బాటలోనే, ప్రస్తుతముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా బీసీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారు," అని మంత్రి సవిత అన్నారు.
ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
అంతకుముందు, 17 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో జరిగిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, "కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం మాత్రమే కాదు, చైర్మన్లు, డైరెక్టర్ల గౌరవం పెంపొందించేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలా కాకుండా బాధ్యతలు అప్పగించి సక్రమంగా అమలు చేయిస్తాం," అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 16 నెలల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా చైర్మన్లదేనని ఆమె సూచించారు.
కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్, మనోబంధు సేవలు ప్రశంసనీయం

### - జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు ఎటువంటి మానసిక రోగి కూడా నిరాశ్రయు లుగా రోడ్లపై ఉండకూడదనే లక్ష్యంతో రెడ్‌క్రాస్ సొసైటీ, మనోబంధు ఫౌండేషన్ సంస్థలు చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయం. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్, మనోబంధు ప్రతినిధులు, అధికారులు పాల్గొని మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనది. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను సమాజం సానుకూల దృక్పథంతో చూడాలి. బాధితులను ఆదరించడం, వినడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, మనోబంధు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ భూపతిరాజు రామకృష్ణ రాజు, ట్రస్టీ డాక్టర్ రామసుబ్బారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి, రెడ్‌క్రాస్ కార్యదర్శి చిట్టిబాబు, సభ్యులు కార్లపాటి శ్రీనివాసరావు, డాక్టర్ రమేష్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కోఆర్డినేటర్ అరవ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేదాస్ నిరాశ్రయుల వసతి గృహం తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

### సీలింగ్ రిపేర్, వసతుల మెరుగుదలపై సూచనలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఈ రోజు శ్రీరామ నగర్‌లో ఉన్న వేదాస్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయానికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, వసతి సదుపాయాలు, ఆహారం, పరిశుభ్రత వంటి అంశాలను సమీక్షించారు. ఒక గదిలో సీలింగ్ పెచ్చులు ఊడిపోవడం గమనించిన ఆయన, ఆ గదిలో ఎవరినీ నివసించనీయకుండా చూడాలని, వెంటనే సీలింగ్ రిపేర్ చేయించాలని నిర్వాహకురాలికి సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహ నిర్వాహకురాలు మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి నిధులు అందకపోవడంతో స్వచ్ఛంద సంస్థల విరాళాల ఆధారంగా వసతి గృహాన్ని నడుపుతున్నామని తెలిపారు. భవనం అద్దె భవనం కావడంతో, అద్దె చెల్లించడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి , ఈ విషయాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహ నిర్వహణను మరింత మెరుగుపరచి, నిరాశ్రయులకు తగిన నీరు, ఆహారం, పరుపులు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు అందించాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని సూచించారు.
ఈ తనిఖీలో న్యాయవాది రాంపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కలను ఛిద్రం చేస్తున్న చంద్రబాబు

**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం**

**యువజన విభాగం ఆధ్వర్యంలో నేడు కోటి సంతకాల సేకరణ**

**హాజరుకానున్న అనంత , బైరెడ్డి సిద్దార్థ రెడ్డి**

**విద్యార్థులు,యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం**

**యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపు**



**అనంతపురం ఎడ్యుకేషన్, నవంబర్ 05,( రిపబ్లిక్ న్యూస్ ):**
డాక్టర్ కావాలన్న పేదవాడి కలను చంద్రబాబు ప్రభుత్వం ఛిద్రం చేస్తోందని వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా నేడు అనంతపురంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి హాజరవుతారని తెలిపారు. యువత, విద్యార్థులు, మేధావులు అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అందులోభాగంగా రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఉంటే అందులో 12 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌కు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో పాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని భావించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలోనే ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభమయ్యాయని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ.... ఓ వైపు సంక్షేమాన్ని అందిస్తూ మెడికల్ కళాశాల నిర్మాణానికి వైఎస్ జగన్ నడుంబిగించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు మెడికల్ కళాశాలల నిర్మాణమే జరగలేదని దుష్ప్రచారం చేశారన్నారు. ఎవరైనా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు మంజూరు చేయాలని కోరతారని, కానీ చంద్రబాబు మాత్రం వద్దని చెప్పిన ఘనుడన్నారు. గత ఎన్నికలకు ముందు ఎక్కడకు వెళ్లినా తనకు 40 ఏళ్ల అనుభవం ఉందని, దేశంలోనే సీనియర్ నేతను.. సంపద సృష్టి ఎలా చేయాలో తెలిసని చంద్రబాబు ప్రచారం చేశారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక సంపద సృష్టి ఏమో గానీ 16 నెలల్లోనే రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలు కూడా అరకొరగా సాగుతోందన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పూర్తవుతాయని.. కానీ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పీపీపీ పద్ధతిలో చంద్రబాబు తన బినామీలు, అనుచరులకు మెడికల్ కళాశాలలను అప్పనంగా కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనంతపురంలో నేడు చేపట్టే కోటి సంతకాల సేకరణలో విద్యార్థులు, యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు హరి, సత్యరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No. 2023/87888




## నందిగామ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో జ్వాలాతోరణ మహోత్సవం వైభవంగా



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో జ్వాలాతోరణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున నుంచే వేలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ వాతావరణం భక్తి రసమయంగా మారింది. దేవస్థానం అధికారులు భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేశారు. జ్వాలాతోరణ దర్శనంతో భక్తులు స్వామివారి అనుగ్రహం పొందినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## నందిగామలో కార్తీక శోభ
### : భక్తులతో విరాజిల్లిన ఉత్సవం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలో కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుండి నదీ స్నానాలు చేసి, నియోజక వర్గంలోని పలు శైవ ఆలయాల్లో చేరారు. 365 దీపాలు వెలిగించి, పరమశివుడికి పంచామృత అభిషేకం నిర్వహించగా, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, అధికారులతో సమన్వయం చేసింది.


## గుమ్మనూరు ఈశ్వర్ నిన్న చెప్పారు
# నేడు చేసి చూపించారు

**గుత్తి నవంబర్ 05 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గుత్తి పట్టణం జెడ్ వీరా రెడ్డి కాలనీలో పర్యటించగా ఆ కాలనీ వాసులు రోడ్లు సరిగా లేవు అని గుమ్మనూరు ఈశ్వర్ దృష్టికి తీసుకురావడంతో గుమ్మనూరు ఈశ్వర్ స్పందించి కాలనీ వాసులు రాకపోకలకు ప్రస్తుతానికి ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మట్టి రోడ్డు వేయించి తర్వాత ఈ విషయాన్ని శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకువెళ్లి జెడ్ వీరా రెడ్డి కాలనీ కి సిసి రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చారు ఈ కార్యక్రమం లో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జెడ్ వీరా రెడ్డి కాలనీ వాసులు పాల్గొనడం జరిగినది...



## నందిగామలో కొత్త సిమెంట్ రోడ్ నిర్మాణానికి మంత్రి, రాజ్యసభ సభ్యులకు ధన్యవాదాలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం ఐతవరం గ్రామంలో రైతులు మరియు గ్రామస్థుల దీర్ఘకాల ఆకాంక్షలు నెరవేరనున్నాయి. మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు మరియు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 2025 అక్టోబర్ 10న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కు సిఫారసు చేసి, వీసం నాగమణి గృహం నుంచి ఐతవరంపంపింగ్ స్కీము వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం కోసం ఎంపీ నిధులు మంజూరు చేయమని అభ్యర్థించారు. దీంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ రూ.44 లక్షల నిధులను అధికారికంగా మంజూరు చేశారు. ఈ రోడ్డు పనులు పూర్తి అయిన తర్వాత రైతులు మరియు గ్రామస్థులకు రవాణా సౌకర్యం సులభమవుతుంది. తంగిరాల సౌమ్య ఆర్.కృష్ణయ్య మరియు కలెక్టర్ లక్ష్మీశ సహ కారానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే సౌమ్య ప్రజల సంక్షేమం పట్ల చూపు తున్న కట్టుబాటును ప్రశంసించారు.


NGIRALA SOWMYA
NANDIGAMA CONSTITUENCY
T. WHIP
LEGISLATIVE ASSEMBLY,
RAVATHI.

+91 99630 17009
+91 85199 17009
: 08678 - 277009

Lr.No.01/WHIP/MLA/NDG/Works/Dt. 10.10.2025

To
Sri R. Krishnaiah Garu,
Hon'ble Member of Parliament (Rajya Sabha),
Government of India,
New Delhi.

Respected Sir,

Sub: Nandigama Constituency- Request for Sanction of Funds under MPLADS for "Construction of C C road from Veesam Nagamani House PWD Pumping Scheme in Ithavaram Village" of Nandigama Mandal Est Rs 72.00 Lakhs- Regarding.

ooOoo

I wish to bring to your kind notice the pressing need for the construction of a Cement Concrete (C.C.) road from Veesam Nagamani House to the PWD Pumping Scheme in Ithavaram Village, Nandigama Mandal, covering a length of 540 meters. This stretch of road is a vital link connecting National Highway-65 to the pumping scheme, serving not only as an access route for farmers transporting agricultural produce but also connecting the local burial ground.

Regrettably, the condition of this road has deteriorated significantly over time. The entire stretch has been badly damaged, posing severe inconvenience to commuters and jeopardizing the safety of local farmers and residents. Despite repeated appeals, no developmental work has been undertaken in this area for a long time.

In view of the above, I earnestly request your kind intervention and seek the sanction of Rs. 72.00 Lakhs from your MPLADS funds for the "Construction Cement Concrete (C.C.) road from Veesam Nagamani House to the PWD Pumping Scheme in Ithavaram Village, Nandigama Mandal". Your support in this matter will bring immense relief to the farming community and general public of the region.

Thanking you Sir,

Yours sincerely,

(TANGIRALA SOWMYA)

# 22/23, Kakani Nagar, Nandigama Village and Mandal, NTR Dist., Andhra Pradesh - 521 185

## కార్తీక పౌర్ణమి సందర్భంగా జగ్గయ్యపేట శివాలయంలో జ్వాలా తొరణ మహోత్సవం
### శాసనసభ్యుడు శ్రీరాంరాజగోపాల్ తాతయ్య ప్రత్యేక పూజ



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేటలోని శ్రీ చంద్రమౌళీ శ్వర స్వామి వారి ఆలయం (పెద్ద శివాలయం)లో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ప్రధానంగా నిర్వహించిన జ్వాలా తొరణ మహోత్సవంలో, శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిధిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరంగా ఆలయం పరిధిలో విశేష దీప ఝులకం, భక్తులతో కూడిన సందడి కనిపించింది. పూజలలో ఆలయ నిర్వాహకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సమయపాలకత్వం, సాంప్రదాయ ఆచరణలు సక్రమంగా కొనసాగించబడ్డాయి.



## అతి రుద్ర హోమంలో ఎమ్మెల్యే






**ఎమ్మిగనూరు, నవంబర్, 5,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ కృష్ణ కాలచక్రం, 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న అతిరుద్ర హోమంలో ఐదో రోజు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. 14 రోజుల పాటు జరిగే ఈ మహా యజ్ఞంలో భాగంగా సుదర్శన సహిత ఏకాదశ రుద్ర హోమాల్లో పాల్గొని, పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ యాగంలో పాల్గొనేందుకు నియోజకవర్గవ్యాప్తంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

## భద్రతా ప్రమాణాలు పాటించని బస్సులపై కఠిన చర్యలు తప్పవు
### ప్రైవేట్, ఆర్టీసీ బస్సులపై ముమ్మర తనిఖీలు- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)**
ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రైవేట్ మరియు ఆర్టీసీ ట్రావెలింగ్ బస్సులపై జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. రాత్రి పూట ప్రయాణించే బస్సుల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందిగా సూచిస్తూ, అవి ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ తెలిపారు.
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు బస్సుల తనిఖీలను కొనసాగిస్తున్నారు. వాహన పత్రాలు, డ్రైవర్ లైసెన్సులు, భద్రతా పరికరాల లభ్యత, సాంకేతిక ప్రమాణాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలను హెచ్చరించి, తక్షణ సరిదిద్దుకునేలా ఆదేశించారు.

'ఫ్రెష్ వాష్ అండ్ గో' కార్యక్రమం
రాత్రిపూట వాహనదారుల అప్రమత్తత కోసం పోలీసులు "ఫ్రెష్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో హైవేలపై ప్రయాణించే డ్రైవర్లను ఆపి ముఖం కడుక్కోవడానికి నీరు అందిస్తున్నారు.
హైదరాబాద్%-%బెంగళూరు, హైదరాబాద్%-%చెన్నై నేషనల్ హైవేలు ఎన్ హెచ్-40, ఎన్.హెచ్-44 పరిధిలోని పుల్లూరు, అమకతాడు, నన్నూరు టోల్‌గేట్ల వద్ద ఈ కార్యక్రమం కొనసాగుతోంది. లారీలు, బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ వాహనాలు ఆపి డ్రైవర్లకు అప్రమత్తత సూచనలు ఇస్తున్నారు.
డ్రైవింగ్ సమయంలో అలసట లేకుండా, కుటుంబ సభ్యుల గురించి ఆలోచిస్తూ జాగ్రత్తగా నడపడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసులు ముఖ్యంగా హైవేలపై ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం విషయంలో సవితి ప్రేమ వీడండి





**ఎమ్మిగనూరు, నవంబర్, 5,(రిపబ్లిక్ న్యూస్):**
ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో అధికారులు సవితి ప్రేమ వీడి తక్షణమే ఎస్సీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే విధంగా భవనిర్మాణ పనులను పూనుకోవాలని లిఅంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ దళిత బహుజన జెఏసి కన్వీనర్ నరసప్ప సుమల చార్లెస్లు మరియు దళిత బహుజన జేఏసీ చైర్మన్ గడ్డం నాగేంద్ర మండిపడ్డారు , ఈ సందర్భంగా ఎమ్మిగనూరు డిటి వీరేంద్ర గౌడ్ కు రిప్రజెంటేషన్ ఇస్తూ.. నాయకులు మాట్లాడుతూ ఆ స్థలంలో బౌండరీ ఏర్పాటు చేయాలన్నారు, అక్కడ రేకుల షెడ్లు వేసుకొని ఐరన్ ప్లాట్ లను నడుపుతున్న నిర్వాహకులు లిప్రైవేటు వ్యక్తులకు రెంట్లు ఇస్తున్నారని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయాన్నారు,లితక్షణమే అధికారులు చర్యలు తీసుకొని ఆ రెంటు వసూలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకొవాలన్నారు, లిస్థల నిర్మాణ విషయంలో కాలయాపన చేస్తే రాడికల్ ఉద్యమాలకు పూనుకుంటామని దాన్ని ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కీర్తన సింగ్, భీమన్న, ప్రసన్న, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## శివ కేశవ అలంకరణలో అలరించిన వైష్ణవి మాత

**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 05, రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివ కేశవుల అలంకారంలో భక్తులను అలరించింది వైష్ణవి దేవి ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేక చేసి కార్తీక మాసం శివకేశవులు ఇద్దరికీ విశేషమని ఈ కార్తీకమాసంలో సకల దేవతలు పూజింపబడతారని ఎంతో పరమ పవిత్రమైన ఈ మాసంలో శివకేశవ అలంకారంలో దర్శన భాగ్యం కల్పించారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఉభయదారులుగా చింతామణికి చెందిన వెంకటేశ్వర్లు రజిత కాటి పేరికి చెందిన బోయకొండప్పలు ఉభయదారులు గా వ్యవహరించారు.



## మంత్రి నారా లోకేష్ ను కలిసిన పతిరాజు



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 05 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును పుంగనూరు నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం నాయకుడు మాదిరాజు లక్ష్మణ రాజు (పతి రాజు) కలిశారు.అమరావతి లోని ఆయన నివాసంలో కలిసి పుంగనూరు నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులను వివరించినట్లు పతిరాజు తెలిపారు అంతేకాకుండా ఎన్నికల సమయంలో నియోజకవర్గ కార్యకర్తలు ఎదుర్కొన్న సమస్యలను పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.


## పత్తి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి
### -గుట్టపాడు ఆర్కే రెడ్డి

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు,ఓర్వకల్లు మండలం లోని అన్ని గ్రామాల రైతులు పత్తి పంట చాలా నష్టపోయారు వర్షాల కారణంగా వారికి కూటమి ప్రభుత్వం నష్టపోయిన వారిని కూటమి ప్రభుత్వం రైతుల పత్తి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి, గుట్టపాడు ఆర్కే రెడ్డి తెలియజేశారు



## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు


**గుత్తి నవంబర్ 05 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలో గల గుత్తి కోటలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈరోజు భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు మొదట స్వామివారి పూజలు చేసి కార్తీకమాసంలో దేవుని ధ్వజ స్తంభం ముందు దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు గుత్తి పట్టణంలోనే వందల సంఖ్యలో స్త్రీలు పురుషులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం వచ్చిన భక్తాదులకు 12 గంటల నుండి నాలుగు గంటల వరకు అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్తీక పౌర్ణమి పూజలు లో దేవుని ప్రత్యేకంగా అలంకరించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు





## విశేషపూజలందుకొన్న శ్రీ రామలింగేశ్వర స్వామి
### -దివ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

**అనంతపురం ఆత్మకూరు, నవంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్ )**
మండల పరిధిలోని సనప గ్రామంలో బుధవారం కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో భక్త జన సమూహం మధ్య విశేషమైన పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు.భక్తులు తమ కోర్కెలు నెరవేర్చుకునేందుకు మొక్కులను చెల్లించారు. సాయంకాలం దీప మహాలక్ష్మి పూజ ఆకాశదీపం, జ్వాలాతోరణం, విశేషమైనటువంటి స్వామి వారి ప్రాకార ఉత్సవానికి సనప పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ,మెడికల్ కాలేజ్ సమస్యలు తీరుస్తాం

**అన్ని వైద్య విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఉత్తమ వైద్యం అందించాలి -కలెక్టర్ డా. ఏ. సిరి**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్‌లలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు.బుధవారం సాయంత్రం మెడికల్ కాలేజ్ సమావేశ మందిరంలో వైద్య విభాగాల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో ఉన్న వసతులు, పరికరాల లభ్యత, సిబ్బంది కొరత తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు.కలెక్టర్ డా. సిరి మాట్లాడుతూ, ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు, సిబ్బంది నియామకాలు, వసతుల ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఆరోగ్య శాఖ మంత్రి మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌తో చర్చించి పెండింగ్ అంశాలను క్లియర్ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. క్యాన్సర్ ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ల నిర్మాణం ఆలస్యమవుతుండటంపై కాంట్రాక్టర్‌ను ప్రశ్నించి, వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా పరిధిలో పనులు పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా పూర్తి చేయాలని సూచించారు.సిఎస్ఆర్ నిధుల కింద అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్ వైద్య సేవల పనితీరు మెరుగుపరచి కేసుల సంఖ్య పెంచాలని వైద్యులను ఆదేశించారు. అనస్తీషియా విభాగంలో డాక్టర్ల కొరత నేపథ్యంలో స్థానిక వైద్యులను ఉపయోగించుకునే వీలుపై ఉన్నతాధికారులతో చర్చిస్తామని తెలిపారు.అలాగే 24 గంటలపాటు రేడియాలజిస్ట్ డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గైనకాలజీ విభాగంలో కోతుల సమస్య పరిష్కారానికి మెష్ ఏర్పాటు వెంటనే చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ అన్నారు %-% అన్ని వైద్య విభాగాల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించగలుగుతాం అని.
సమావేశంలో మెడిసిన్, ఆర్థో, పీడియాట్రిక్, ఇఎన్టి, ప్లాస్టిక్ సర్జరీ, కార్డియాలజీ, యూరాలజీ, నియోనాటాలజీ, నెఫ్రాలజీ, ఎండోక్రైనాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, డెర్మటాలజీ, మైక్రోబయాలజీ, ఫిజియాలజీ, క్యాన్సర్ ఆసుపత్రి విభాగాల హెడ్స్ తమ అవసరాలు, సిబ్బంది కొరతల వివరాలను వివరించారు.
సమావేశంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, కంటి ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వరరెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, ఏపీ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్లు, అన్ని విభాగాల హెడ్‌లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# సిక్కు మత స్థాపకుడు గురు నానక్ 556 వ జయంతి



**గుత్తి నవంబర్ 05 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ని బుధవారం ఉదయం సిక్కు మత స్థాపకుడు గురు నానక్ 556వ జయంతి పెన్షన ర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో గురు నానక్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు నానక్ చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ పూల మాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ గురు నానక్ జయంతి మొదటి సిక్కు గురువు గురు నానక్ పుట్టిన రోజు ను ఒక పండుగ గా జరుపుకునే రోజు.ఈ పండుగను గురు నానక్ ప్రకాష్ ఉత్సవ్, గురు నానక్ దేవ్ జీ గుర్పు రబ్ అని కూడా పిలుస్తారు. అత్యంత ఉన్నత మైన గురువు లలో ఒకరైన గురు నానక్ దేవ్ సిక్కు మత స్థాపకుడు. సిక్కు మతంలో ఎక్కువగా జరుపుకొనే ఉత్సవాలు పది మంది గురువు ల వార్షికోత్సవాలకు సంబంధించిన వి.ఈ గురువు లు సిక్కుల నమ్మకాలను రూపొందించ దానికి ముఖ్య కారకులు. సిక్కు మత స్థాపకు డైన నానక్ 1469లో కార్తీక పౌర్ణమి రోజున జన్మించారు. ప్రతి సంవత్సరము ఇదే రోజున ప్రపంచ మంత టా ప్రార్థనలతో ఈ పర్వ దినమును వేడుకగా జరుపుకుంటారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి,నారాయణరెడ్డి, గోవిందప్ప, నారాయణ శెట్టి,లక్ష్మి నారాయణ రెడ్డి, శామ్యూల్, మద్దు లేటి,హస్సన్ అహమ్మద్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉర్దూ విద్యార్థులకు ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ

**పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి సబీహా పర్వీన్ పిలుపు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)**
కర్నూలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ) ప్రాంగణంలో 10వ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శ్రీమతి సబీహా పర్వీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రాక్టీస్ మెటీరియల్‌ను సమర్థవంతంగా వినియోగించుకొని రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి అని పిలుపునిచ్చారు.హజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సూరి మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, వాటిని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రధాన ఉపాధ్యాయుడు పుష్పరాజ్ మాట్లాడుతూ, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్. ద్వారా రూపొందించిన ఈ ప్రాక్టీస్ పేపర్లు విద్యార్థుల ప్రతిభను పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు థాహెరున్నిసా, సలేహా బేగం, అబ్దుల్ సుకుర్, ఈమ్రానా మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉందని, విద్యార్థులు తమకు అందించిన పాఠ్య సామగ్రిని పూర్తిగా వినియోగించుకొని భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మైనారిటీ వెల్ఫేర్ మంత్రి ఎన్.ఎం.డి. ఫారూఖ్ వారికి ఈ అధ్యయన సామగ్రిని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం

# విజయవనం (పుల్లయ్య పార్క్)

**కార్తీక వనసమారాధనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)**
ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం విజయవనం (పుల్లయ్య పార్క్) అని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు.బుధవారం కర్నూలు నగర శివార్లలోని వెంకన్న బావి సమీపంలోని విజయవనంలో, జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
కార్తీక మాసంలో వనసమారాధన ఆచరించడం పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుంది. ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగస్వామ్యం కావాలి” అని పిలుపునిచ్చారు.
అదే విధంగా విజయవనాన్ని పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతి సౌందర్యం సమృద్ధిగా ఉన్న విజయవనాన్ని పర్యాటకులు తప్పనిసరిగా సందర్శించాలని విజ్ఞప్తి చేశారు.

**ఆట, పాటలతో ఉల్లాసంగా గడిపిన అధికారులు**

నిత్యం పనుల్లో నిమగ్నమై ఉండే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు ఈ రోజు కాసేపు పని ఒత్తిడిని మర్చిపోయి ఆట, పాటలతో ఉల్లాసంగా గడిపారు.
మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, వాలీబాల్, షటిల్, బెలూన్ పిక్ ఆటల్లో అందరూ పాల్గొన్నారు.
జిల్లా కలెక్టర్ షటిల్, క్యారమ్, మ్యూజికల్ చైర్స్ ఆటల్లో, జాయింట్ కలెక్టర్ టగ్ ఆఫ్ వార్, షటిల్, క్యారమ్ ఆటల్లో పాల్గొన్నారు.టగ్ ఆఫ్ వార్ మరియు షటిల్ ఆటల్లో జాయింట్ కలెక్టర్ టీమ్ విజయం సాధించింది.
కార్యక్రమం ప్రారంభంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విజయవనంలో మొక్కలు నాటి, ఉసిరి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు.షటిల్ గేమ్‌లో గెలిచిన జాయింట్ కలెక్టర్‌కు,మ్యూజికల్ చైర్స్‌లో గెలిచిన సాంఘిక సంక్షేమ అధికారి రాధికకు,బెలూన్ పిక్ గేమ్‌లో గెలిచిన అగ్నిమాపక శాఖ అధికారి అనురాధకుకలెక్టర్ తులసి బ్యాగ్‌లు బహుమతులుగా ప్రధానం చేశారు.
కార్యక్రమంలో ఫారెస్ట్ కన్సర్వేటర్ బి. వి. కృష్ణమూర్తి, డి.ఆర్.ఓ సి. వెంకట నారాయణమ్మ, అటవీ శాఖ అధికారి శ్యామల, ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని ఆర్జెడికి వినతిపత్రం

**ఎవిద్యార్థి సంఘాలకు హామీ ఇచ్చిన ఆర్జెడి**



**ఎమ్మిగనూరు, నవంబర్, 5,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు మండలం లో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని కడప ఆర్జెడి అయినటువంటి శామ్యూల్ గారికి విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేయడం జరిగింది దీనికి ఆయన స్పందించి కొన్ని రోజుల్లోగా సరైన అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేస్తామని విద్యార్థి సంఘాలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్ కృష్ణ కాజా శేఖర్ రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల దోపిడీ అరికట్టాలంటూ అదేవిధంగా విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడం దారుణమని అదేవిధంగా ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోయినా బుక్స్ ఫీజు అని యూనిఫామ్ ఫీజు అని మిగతా ఫీజుల తో కలిపి వీరు అధిక మొత్తంలో వసూలు చేస్తూ ఉంటే దీనిని ప్రశ్నించేటటువంటి వారిపై కేసులు పెడతామని బెదిరించే కోణంలో వీరు ఉన్నారంటూ మరియు ఇకనైనా వీరి ఆకృత్యాలను విద్యాశాఖ గమనించి ఈ పాఠశాలలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

# ప్రకృతి వ్యవసాయంతో రైతు బలపడాలి

**: కలెక్టర్ డా. ఏ. సిరి**

**రైతులు రెండు మూడు రకాల పంటలు సాగు చేయాలి**

**పాడి పశువుల పెంపకం తో రైతులు బలపడాలి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 5)**
ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎన్నో లాభాలను అందిస్తుందని, అందుకే రైతులు ప్రకృతి పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు.బుధవారం కల్లూరు మండలంలోని పెద్ద టేకూరు, తడకనపల్లె గ్రామాలలో ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, పంటల పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ౦ “ప్రకృతి పద్ధతుల్లో సాగు చేయడం వల్ల ఖర్చులు తగ్గి నేల సారవంతం అవుతుంది. అధికంగా పురుగు మందులు వాడడం ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరం. వాటి వాడకాన్ని తగ్గించాలి” అని సూచించారు.నీరు లభించే పొలాల్లో తక్కువ పెట్టుబడి పంటలైన కాయగూరలు సాగు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల వివరాల ప్రకారం, కల్లూరు మండలంలో 16,934 మంది రైతులు మొత్తం 42,033 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా పత్తి, ఉల్లి పంటలు అధికంగా ఉన్నాయి.పెద్ద టేకూరు గ్రామానికి చెందిన రైతు కోటయ్య శనగ పంటను కలెక్టర్ పరిశీలించారు. కోటయ్య మాట్లాడుతూ, “2.5 ఎకరాల్లో పంట సాగు చేస్తున్నాను. ఎకరానికి రూ.15,000 నుండి రూ.20,000 వరకు ఖర్చవుతుంది. వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 6%-%8 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది” అని వివరించారు.
తరువాత కలెక్టర్ మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు దస్తగిరి పొలాన్ని సందర్శించారు. ఆరు ఎకరాల్లో సాగు చేస్తున్న మొక్కజొన్న పంట పరిస్థితులను పరిశీలించి, రైతులకు “ఒకే పంటపై ఆధారపడకుండా రెండు మూడు రకాల పంటలను సాగు చేస్తే ఒక పంట రాకపోయినా మరొక పంట ద్వారా ఆదాయం వస్తుంది” అని సూచించారు.
తడకనపల్లెలో పశువుల హాస్టల్ పరిశీలన
తరువాత కలెక్టర్ తడకనపల్లె గ్రామంలోని పశువుల హాస్టల్‌ను సందర్శించారు. అక్కడ 40 గేదెలు ఉండగా, గ్రామంలో రోజుకు 500 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని అధికారులు తెలిపారు. వాటితో రోజుకు 100 కిలోల పాల కోవా తయారు చేస్తున్నారు.
ఈ హాస్టల్ జిల్లా వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్న కలెక్టర్, “వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి మరింత బలపడుతుంది” అని సూచించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తహశీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ సహేరబి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభీష్టద మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో

# వైభవంగా కార్తీక దీపోత్సవం

**కార్తీక దీపాల కాంతులతో శోభాయమానంగా ప్రకాశించిన ఆలయం**

**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 5, రిపబ్లిక్ న్యూస్**
శ్రీ అదృష్టద ప్రసన్న పార్వతి దేవి సమేత మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదిదంపతులు శివపార్వతులకు ఉదయాన్నే ఆలయ ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు, కుమారస్వామి, మహేష్ స్వాముల ఆధ్వర్యంలో పవిత్రజల సుగంధ ద్రవ్య పంచామృతాభిషేకాలు నిర్వహించి పలు వర్ణాల పుష్పాలతో స్వామివార్లను ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుండి ఆలయానికి భక్తులు పోటెత్తారు . సాయంకాలం గ్రామ పరిసర ప్రాంతాల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో శివ నామాన్ని స్మరిస్తూ వెలిగించిన దీపాల కాంతులతో ఆలయం శోభాయమానంగా ప్రకాశించింది. కిక్కిరిసిన జన సందోహం మధ్య ఆలయ ధ్వజస్తంభంపై అఖండ జ్యోతి వెలగగానే శివనామస్మరణతో ఆలయం దద్దరిల్లింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం నందు ఎటువంటి తొక్కిసలాటలు జరుగకుండా గ్రామ పెద్దలు ముందస్తు చర్యలు చేపట్టి పర్యవేక్షించారు. దర్శనానంతరం భక్తులకు స్వామివారి పవిత్ర తీర్థ ప్రసాదాలను అందజేశారు..

# నంద్యాల ఐఎంఏ మహిళా విభాగ నూతన కార్యవర్గం ఎన్నిక.

**అధ్యక్షురాలుగా డాక్టర్ మాధవి**

**కార్యదర్శులు గా డాక్టర్ సునీత,డాక్టర్ శైలజ**



నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి.



నంద్యాల ఐ.ఎమ్.ఏ. మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ పెసల సునీత.



నంద్యాల ఐ ఎమ్ ఏ. మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ శైలజ.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు.250 మంది మహిళా వైద్యులు నంద్యాల ఐఎంఏ లో ఉన్నారు.రెండు సంవత్సరాల పదవీ కాలానికి 38 మంది తో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని సీనియర్ మహిళా వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ వసుధ,డాక్టర్ లక్ష్మీ సౌజన్య పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు.ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం నూతన అధ్యక్షురాలు గా మధు చిన్నపిల్లల ఆసుపత్రి నిర్వాహకురాలు,సీనియర్ అనస్తిషియా వైద్య నిపుణులు డాక్టర్ మాధవి ఎంపికయ్యారు.డాక్టర్ పెసల సునీత, డాక్టర్ శైలజ కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు.
కోశాధికారిగా డాక్టర్ హరిత,
ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగ రేఖ,డాక్టర్ ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ శశికిరణ్, డాక్టర్ నెట్ల శిల్ప, డాక్టర్ సింధుశ్రీ ,డాక్టర్ గీతావాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డాక్టర్ వేమిరెడ్డి రాధిక, డాక్టర్ రజని, డాక్టర్ తనూజ, డాక్టర్ దివ్య తేజ, సహ కోశాధికారులుగా డాక్టర్ లలిత, డాక్టర్ మల్లీశ్వరి ఎంపిక కాగా,
కార్యవర్గ సభ్యులుగాడాక్టర్ సునీత,డాక్టర్ అనూష హేమంత్, డాక్టర్ కీర్తి, డాక్టర్ అనిత, డాక్టర్ భారతి, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ వకుల క్రాంతి, డాక్టర్ మధు ప్రీతి, డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ అనూష గింజుపల్లి, డాక్టర్ ఫాతిమా, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ అనుప్రియ, డాక్టర్ శివజ్యోతి, డాక్టర్ చరిష్మా లు ఎన్నికయ్యారు. ఐఎంఏ రాష్ట్ర విభాగం లో ఉన్న డాక్టర్ వసుధ, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, గతంలో నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి నాయకత్వం వహించిన డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణ కుమారిలు ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు.నూతన నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ అనిల్ కుమార్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత,డాక్టర్ శైలజ లు మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాలలో వైద్య శిబిరాలు, విద్యాసంస్థలలో బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వస్తున్నామని ఈ సేవా కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని అన్నారు. నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం తో కలిసి సంయుక్తంగా వైద్యులకు ఆధునిక ఆవిష్కరణలపై నిరంతర వైద్య విద్య సదస్సులు నిర్వహిస్తామన్నారు.

# విద్యాసంస్థల బస్సులు, వ్యాన్ డ్రైవర్లు రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి

**-నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి జివి.శివారెడ్డి.**





**నంద్యాల బ్యూరో, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** రవాణా కమిషనర్ వారి ఆదేశాల మేరకు, నంద్యాల పట్టణ పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి గారు మరియు ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ గారు కలిసి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలకు చెందిన బస్సులు, వ్యాన్ల వంటి వాహనాలు నడపేటప్పుడు పాటించవలసిన రోడ్డు భద్రతా నియమాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం సంభవించినప్పుడు విద్యార్థుల రక్షణ కోసం అనుసరించవలసిన చర్యలు, వాహనాల్లో తప్పనిసరిగా అమర్చవలసిన భద్రతా పరికరాలపై విపులంగా అవగాహన కల్పించారు.ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యం రవాణా శాఖ సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను అనుసరించి విద్యార్థులను పాఠశాలకు సురక్షితంగా తీసుకురావడం, తిరిగి వారి గమ్యస్థానాలకు భద్రంగా చేర్చడం విద్యాసంస్థల యాజమాన్యానికి పూర్తి బాధ్యత అని సూచించారు. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారి జి. శ్రీకాంత్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి జి. సుబ్బయ్య అలాగే నంద్యాల పట్టణంలోని వివిధ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో వన్ స్టాప్ సెంటర్‌కు శంకుస్థాపన





**నంద్యాల బ్యూరో, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాకు వన్ స్టాప్ సెంటర్ మంజూరైందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న వన్ స్టాప్ సెంటర్ భవనానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం వన్ స్టాప్ సెంటర్" పథకం కింద దేశవ్యాప్తంగా మహిళల రక్షణ, సహాయం, పునరావాసం కోసం సెంటర్లను ఏర్పాటు చేస్తోందని, ప్రస్తుతం నంద్యాల జిల్లా కూడా ఆ జాబితాలో చేరడం గర్వకారణమని తెలిపారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి రూ. 60 లక్షల నిధులు కేటాయించగా, నిర్మాణ బాధ్యతను ఏపీఎంఎస్ఐడీసీ ఏజెన్సీకి అప్పగించామని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా బాధిత మహిళలు మరియు బాలికలకు ఆరోగ్య సేవలు, న్యాయ సలహాలు, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి వంటి ఐదు రకాల సమగ్ర సేవలను ఒకే చోట అందించనున్నట్లు వివరించారు. వన్ స్టాప్ సెంటర్ లక్ష్యం మహిళలపై జరిగే హింసా సంఘటనలలో బాధితులకు తక్షణ సహాయం అందించడం, వారికి మానసిక ధైర్యం, చట్టపరమైన రక్షణ, మరియు అవసరమైన వైద్యసహాయం అందించడమేనని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాధిత మహిళల తరలింపు మరియు అత్యవసర సేవల నిమిత్తం ఉపయోగించే వాహనానికి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, జిల్లా అధికారులు, మహిళా సంక్షేమ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్వాలాతోరణం కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**స్వయంగా హాజరై భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**





**నంద్యాల క్రైం, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో గంగాధర మండపం వద్ద జరగనున్న జ్వాలాతోరణం కార్యక్రమానికి స్వయంగా హాజరై భక్తుల భద్రత, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ సునీల్ షోరాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గుడి పరిసర ప్రాంతాలు, గంగాధర మండపం, క్యూలైన్లు, నంది మండపం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ జ్వాలాతోరణం కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని ముఖ్యమైన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. భక్తులు పోలీసు వారి హెచ్చరికలను సూచనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# రమా సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతం.





**నంద్యాల బ్యూరో,నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల పట్టణంలోని శ్రీ రమ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రమా సత్యనారాయణ స్వామి సేవాసమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సామూహిక సత్యనారాయణ వ్రతంలో ఆలయ అర్చకులు ప్రసన్నకుమార్ సత్యనారాయణ వ్రతానికి హాజరైన దంపతులచే శాస్త్రోత్తకంగా సత్యనారాయణ స్వామివారి వ్రతాన్ని నిర్వహింపజేశారు. ఈ సత్యనారాయణ వ్రతానికి కావలసిన ఏర్పాట్లను ఈవో సి మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశారు.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజున సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఉచితంగా దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించుకోవలసిన దంపతులు దేవాలయ ఆఫీసులో సంప్రదించి సత్యనారాయణ వ్రతాలను ఉచితంగా ప్రతినెల పౌర్ణమి రోజున నిర్వహించు కోవచ్చని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలను జిల్లాలో ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ : అత్యవసర పరికరాల కోసం ఎంపీ ల్యాడ్స్ నిధులు వినియోగం - ఎంపీ బైరెడ్డి శబరి**

**రోగులకు మెరుగైన వైద్య సేవలు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి- కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్):** ప్రతిరోజు సుమారు 1500 మంది రోగులు వస్తున్న నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అన్ని మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలు, మెరుగైన చికిత్సా సేవలు అందించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా అధ్యక్షతన జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాల లోపాలు, వైద్య సిబ్బంది కొరత, పారిశుద్ధ్యం, మానవ వనరులు, పరికరాల అవసరం తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రి ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించనున్నట్లు స్పష్టం చేశారు. ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునీకరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, గతంలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు భూమిపూజ చేసినట్లు గుర్తుచేశారు. అదేవిధంగా మహిళల భద్రత, రక్షణ కోసం వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి కూడా ఈరోజు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది కొరతను తక్షణమే గుర్తించి, త్వరగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జరిగే ఆపరేషన్లు ఎక్కువగా ఉంటే, ఆసుపత్రి అభివృద్ధికి అంతగా నిధులు సమకూరుతాయని చెప్పారు. ఆ నిధుల ద్వారానే ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలనీ, అనవసర సిజేరియన్ ఆపరేషన్లపై జిల్లా వైద్య శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసర ప్రాంతాల డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో బెడ్ సామర్థ్యం, వైద్య విద్యార్థుల సౌకర్యాలు, వైద్య పరికరాల లభ్యత, సిబ్బంది ఖాళీలు వంటి అంశాలపై సమీక్షించామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు కొత్త ఏజెన్సీని కేటాయించామని, సెక్యూరిటీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వచ్చిన నిధులను ఆసుపత్రి అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో టెక్నీషియన్ల కొరత, పరికరాల అవసరం, సిఎస్ఆర్ మరియు ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే గర్భంలో గర్ల్ బేబీల అబార్షన్లు ఎక్కువగా జరుగుతున్నాయన్న అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు.

**సమావేశంలో ఆమోదించిన అంశాలు:**

గత ఏప్రిల్‌లో జరిగిన సమావేశం నుండి ఇప్పటివరకు అభివృద్ధికి ఖర్చు చేసిన వివరాలను పరిశీలించి ఆమోదం.

పాత డీజిల్ బిల్లుల బకాయిలకు రూ.97,500/- చెల్లింపుకు ఆమోదం.

ఎంసిహెచ్ బ్లాక్‌లో రోటరీ క్లబ్ సహకారంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆమోదం.

ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలను పైఅధికారులకు సమర్పిస్తాం.

ఐదు లక్షల రూపాయల లోపు పరికరాలను కలెక్టర్ నిధుల ద్వారా, ఐదు లక్షల దాటిన పరికరాలను ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా సమకూర్చే నిర్ణయం.

సంబంధిత ఏజెన్సీ సహకారంతో మహాప్రస్థానం వాహనాలు సమకూర్చే నిర్ణయం.

ప్రభుత్వ పథకం కింద ఏర్పాటు చేస్తున్న తృప్తి క్యాంటీన్‌ను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించనున్నట్లు ప్రకటించారు.

# యువతలోని ప్రతిభను ప్రదర్శించడానికి చక్కని అవకాశం

**యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**దేశ అభివృద్ధిలో యువతదే ప్రధాన పాత్ర - ఎంపీ బైరెడ్డి శబరి**







**నంద్యాల బ్యూరో, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** విడుదల యువతలోని ప్రతిభను వెలికితీయడానికి యువజనోత్సవాలు ఒక సువర్ణావకాశమని, యువత తాము నైపుణ్యం కలిగిన రంగాల్లో ప్రతిభను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల ఆడిటోరియంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్, కళాశాల చైర్మన్ జి. రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ప్రగతి, టిడిపి నాయకుడు ఎన్.ఎం.డి. ఫిరోజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువతలోని సృజనాత్మకత, ప్రతిభ, నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం యువజనోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని తెలిపారు. వ్యాసరచన, వాక్చాతుర్యం, పెయింటింగ్, నృత్యం, గానం, జానపద కళలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువతకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇదే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని అన్నారు. విద్యార్థి దశలో ఎదురయ్యే గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో విజయపథంలో ముందుకు సాగవచ్చన్నారు. జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుంచే ఉన్నందున, విద్యార్థులు తమ నైపుణ్యాలను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం నుండి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, వారిలో నేర్చుకునే తపనను పెంపొందించాలన్నారు.ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో యువత ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. యువత సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూ ఆధునికతను అంగీకరించాలన్నారు. మహిళా క్రికెట్ జట్టు ఇటీవల వరల్డ్ కప్ గెలిచి దేశ గౌరవాన్ని నిలబెట్టిందని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని తమ తమ రంగాల్లో ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 5( రిపబ్లిక్ న్యూస్):**బుధవారం జిల్లా కలెక్టర్ కోల్చారం మండల పరిధిలోని సంగయ్య పేట గ్రామా పరిధిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. జిల్లాలో ఇప్పటివరకు 34,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారుఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి పంపించేయాలని సూచించారు. ఇక వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు.

# ఉపాధి లేక అవస్థలు పడుతున్న యువత

**ఆందోల్ నవంబర్ 5( రిపబ్లిక్ న్యూస్)**



**ఆందోల్ నియోజకవర్గం** నుంచి కాంగ్రెస్ పార్టీ మంత్రిగా ప్రాతినిధ్య వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ గారికి ఆందోల్ నియోజకవర్గం లో ఉన్న యువత కోరుకుంటున్నది ఏందంటే హైదరాబాదు నుంచి మొదలు పెడితే సంగారెడ్డి వరకు అనేక కంపెనీలు వెలిసి ఉపాధి సౌకర్యాలు కల్పిస్తూ జీవనోపాధి చూపిస్తున్న నాయకులు ఎందరో ఉన్నారు మన నియోజకవర్గంలో ఒక ఉన్నతమైన స్థానంలో మంత్రివర్గంలో ఉన్న మీరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువత యువకులకు కనీస జీవన ఉపాధి కల్పన కోసం ఎందుకు ఆలోచన చేయడం లేదని యువత కోరుకుంటున్నారు ఎందుకంటే విద్యారంగంలో అనేక రకాలుగా మార్పులు తీసుకొచ్చారు కానీ యువతకు ఉపాధి కల్పించడంలో ఎందుకు మీ మొండి నిర్లక్ష్యం అని యువకులు ఆర్థికంగా ఎదవ వద్దా డబ్బులు సంపాదించ వద్ద కుటుంబ భారాన్ని మోయవద్ద అందుకనే మీతో తెదేపరచడం ఏమిటంటే నియోజకవర్గంలో ఒకటి లేదా రెండు పెద్ద కంపెనీలను తీసుకొచ్చి నిరుద్యోగ నిర్మూలన వ్యవస్థను నెలకొల్పాలని నియోజకవర్గంలో ఉన్న చదువుకొని ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి ఈ విషయాలు మీ దృష్టికి తీసుకురావడం కోసం ఎంతో ప్రయత్నం చేసిన మీ దగ్గర ఉన్న పీఏ లు సమాచారాన్ని మీకు అంది వ్వ లేకపోవడం చాలా బాధాకరం వాళ్లు ఈ నియోజకవర్గానికి చెందిన వాళ్ళ లేక పక్క రాష్ట్రం నుంచి వచ్చిన వాళ్ళ నియోజకవర్గంలో ఉన్న యువత బాధను అర్థం చేసుకుంటారని ఉద్దేశంతోనే ఏక పత్రిక ప్రకటనను విడుదల చేయడం జరుగుతుంది

# పేరుకే డబల్ బెడ్ రూమ్ ఆచరణలో శూన్యం



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 5 రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ మండలం కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు ఏ రెండు మూడు రోజుల క్రితం వచ్చిన వార్త పత్రిక కథనాన్ని చూస్తే ఆందోల్ మండలంలో నిజానికి ఇండ్లు లేని కుటుంబాలు ఉన్నాయా లేవా అనే విషయం పెద్ద ప్రశ్నార్ధకం ఎందుకంటే ఈ మండలంలో డిప్యూటీ తాసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మధుకర్ రెడ్డి గారు ఈ సమస్య ఆయన కంటికి కనబడడం లేదా లేకుంటే ఈ విషయంలో ఎవరిదైనా హస్తం ఉన్నదా అని ఆలోచన చేయాల్సిన సందర్భం వస్తుంది సరే అదేవిధంగా మునిసిపల్ అధికారి కూడా అదే దారిలో ప్రయాణిస్తున్నాడు ప్రజలకు సరైన న్యాయం చేయని ఏ అధికారి అయినా సరే దానికి తగిన గుణపాఠం అనుభవించక తప్పదు అని పెద్దలు చెప్పిన సామెత కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్లు పేర్లు లేని వాళ్ళు వచ్చిన వారికి అనుమతిస్తూ చర్యలు తీసుకోవాలని రిపబ్లిక్ న్యూస్ డిమాండ్ చేస్తుంది

# డిప్యూటీ తహశీల్దార్ పైన ఎందుకు అధికారుల నిర్లక్ష్యం


**ఆందోల్ నవంబర్ 5( రిపబ్లిక్ న్యూస్)**



ఆందోల్ నియోజకవర్గం లో ఆందోల్ మండలంలో గత 20 నుంచి 30 సంవత్సరాల నుంచి మొదలు పెడితే ఏ ఒక్క అధికారి కూడా రెండు సంవత్సరాలు కంటే ఎక్కువ బాధ్యతలో ఉన్న పరిస్థితి లేదు కానీ ఆంతర్యం ఏందో తెలియదు డిప్యూటీ తాసిల్దారుగా గత నాలుగు నుంచి ఐదు సంవత్సరాల నుంచి బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నప్పటికీ కనీసం ఆందోల్ ఎమ్మార్వో అనే పేరే వినపడని ప్రశక్తి ఏదున్న ఏ సమస్య ఉన్న ఆఫీసులో తాసిల్దార్ ఉండని ఉప తాసిల్దార్ మొత్తం బాధ్యత నిర్వహిస్తూ ఆయనకు నచ్చిన విధంగా రిజిస్ట్రేషన్ వ్యవహారం నుంచి మొదలు పెడితే ఆయన చేసే పనులకు ఆయన యొక్క హోదాకు అసలు పొంతన లేకుండా పోయింది దీని వెనకాల ఎవరున్నారు అనేది పెద్ద ఆశ్చర్యం ఎందుకంటే ఒక ఎమ్మార్వో ఆఫీస్ ను ఉప తహసిల్దార్ నడిపి యడం అనేది ఇంతవరకు సమంజసంఎంత తవరకు సమంజసం కావున ఆందోల్ మండలానికి నూతన తాసిల్దార్ ను నియమించి ఆయన చేతుల మీదుగా పనులు జరిగే విధంగా బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసి ప్రస్తుతం ఉన్నటువంటి ఉప తాసిల్దార్ మధుకర్ రెడ్డి గారు ఆయన యొక్క వృత్తిని దాటకుండా జిల్లా అధికారులు ఆయనకు ఆదేశాలు ఇవ్వాలని అదేవిధంగా ఇదే నియోజకవర్గానికి చెందిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు కూడా ఆయనకు సరైన సమయపాలనతో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేకుండా చూడాలని నియోజవర్గం లో ఉన్న ప్రజలు కోరుకుంటున్నారు

# కేసుల పేరుతో మబ్బే పెడుతున్న అధికారులుడబుల్ బెడ్ రూమ ఇల్లు లేక అవస్థలు పడుతున్న ప్రజలు

**ఆందోల్ నవంబర్ 5రిపబ్లిక్ న్యూస్:**



అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకి ఇవ్వాలని ఆనాటి కేసిఆర్ ప్రభుత్వం తెలియజేశాడు కానీ ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వకుండా ఇల్లు బిల్డింగ్లు ఉన్న వారికే మంజూరు చేశారు అప్పటి ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం కూడా ఇల్లు ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇండ్లు లేని వారికి ఇవ్వివ్వడం లేదు. నిజానికి ఇంజనీరింగ్ కుటుంబాలు ఉన్నాయా లేవా అనే విషయం పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. అందోల్ మండల్ తాసిల్దార్ బాధ్యత నిర్వహిస్తున్న మధుకర్ రెడ్డి ఈ సమస ఆయన కంటికి కనబడడం లేదా అని ప్రజలు అంటున్నారు. ఈ విషయంలో ఎవరిదైనా హస్తముందా అని ఆలోచన చేయాల్సిన సందర్భం వస్తుంది సరే అదేవిధంగా మున్సిపల్ అధికారి ఏ రవీందర్ కూడా నిమ్మకు నీరెత్తినట్లు అదే దారిలో ప్రయాణిస్తున్నాడు ప్రజలకు సరైన న్యాయం చేయని ఏ అధికారైనా తగిన గుణపాఠం అనుభవించక తప్పదని పెద్దలు చెప్పిన సామెత కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి డబల్ బెడ్ రూములు నిరుపేదలకు ఇవ్వాలని ఇవ్వని ఎడల పై అధికారులకు చెప్పి వారి పైన చర్యలు తీసుకోమని రిపబ్లిక్ న్యూస్ డిమాండ్ చేస్తుంది.

# సౌదీ అరేబియాలో రాయికల్ తోట ధర్మయ్య జిద్ద రోడ్డు దాటుతుండగా యాక్సిడెంట్ లో మృతి



**రాయికల్ పట్టణం, నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ వాసి తోట ధర్మయ్య ఉపాధి నిమిత్తం గత 10 సంవత్సరాల నుండి సౌది అరేబియా దేశానికి వలస వెళ్ళుడేవాడు.నిన్న రాత్రి జెద్దా దగ్గర రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురికావడం జరిగింది. మరియు ఆ ప్రమాదంలో దురదృష్టవశాత్తు అతను ప్రాణాలు కోల్పోవడం జరిగింది

# ఆలూరు రెవెన్యూ మత్స్య పారిశ్రామిక ముదిరాజ్ సహకార సంఘం ఏర్పాటు చేయాలి.....

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్**



**రాయికల్ పట్టణం, నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో రాయికల్ మండలం ఆలూరు గ్రామ మత్స్య పారిశ్రామిక ముదిరాజ్ సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారికి వినతిపత్రం సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్కు లేఖ రాశారుజగిత్యాల జిల్లా రాయికల్ మండల%శ% ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో గల కొత్త చెరువు లో చేపలు పెంచుకొనుటకు మత్స్య పారిశ్రామిక ముదిరాజ్ సహకార సంఘం ఏర్పాటు చేయాలనీ జీవన్ రెడ్డి అన్నారురాయికల్ మండల ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో దాదాపు 100కు పైగా మత్స్య చేపల వృత్తిపై ఆధారపడి ఉపాధిపొందే ముదిరాజ్ కుటుంబాలు కలవుఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నుండి, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కుల వృత్తులను ప్రోత్సహించటలో భాగంగా ప్రత్యేకించి మత్స్యకారులు, గంగపుత్రులు %ఓ% ముదిరాజ్ కులస్తులువారి కుల వృత్తి పై వారికే అధికారం ఉండేవిధంగా, వేలం పద్దతి లేకుండ సహకార సంఘాల ద్వారా, ఏ గ్రామపరిధిలో ఉన్న చెరువులు కుంటలైన ఆ గ్రామ పరిధిలోగల మత్స్యకారులకు మాత్రమే చేపలు పెంచుకొనుటకు అవకాశాలు ఉండే విధంగా ఆగ్రామపరిధిలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు మాత్రమే అవకాశాలు కల్పించబడే విధంగా చట్టాలు రుపొందించబడిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితులలను రాయికల్ మండల ఆలూరు రెవెన్యూ గ్రామ పరిధిలో గల మత్స్యకారులకు ముదిరాజ్ కులస్తులకు సహకార సంఘం ఏర్పాటు చేయుటకు విజ్ఞప్తి చేయగా నిబంధనలకు అనుగుణంగా గ్రామసభ తీర్మాణం చేయవలసిన ఆవశ్యకత ఉండగా గ్రామస్తులు మత్స్య సహకార సఘం ఏర్పాటు తీర్మాణం ఆమోదించలేక పోవటంతో ఆలూరు మత్స్య కారులు రాష్ట్ర ప్రభుత్వం నుండి కల్పించబడే రాయితీలు చేపనారు ఫిష్ సీడ్ కల్పన, మరియు ప్రమాద బీమా సౌకర్యలతో పాటు ఇతర సౌకర్యాలు ఫిషింగ్ నెట్స్ చేపల విక్రయానికి సంభంధిత వాహనాలు ఏవికూడ సౌకర్యాలు పొందలేక పోతున్నారు

జిల్లా కలెక్టర్ వాస్తవాలను పరిగణలోకి తీసుకొంటు రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు అనుగుణంగా ఆలూరు రెవిన్యూ ఫిషర్మెన్ కోపరేటియూ సొసిటీ ఏర్పాటుకు ప్రతిపాదన నివేదించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొని గలరని మాజీమంత్రి జీవన్ రెడ్డి వినతి పత్రము అందజేశారు

# ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**- అన్నా సంతార్పణ**

**రాయికల్ పట్టణం, నవంబర్ 05, ( రిపబ్లిక్ న్యూస్)**





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో పండితులు శివశంకర్ శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపుకున్నారు.. మహిళలు కార్తీకదీపాలను ఉసిరి చెట్టు దగ్గర పెట్టి మా కుటుంబాలను పిల్లలను చల్లగా చూడాలని కోరుకున్నారుఅనంతరం సాయిప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు మరిపెల్లి నారాయణ గౌడ్, నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, నేరెళ్ల లక్ష్మయ్య, చంద్రకంటి రవీందర్, బొమ్మెన ముత్తన్న, వంగరాజు, చౌదారపు లద్దు, ప్రతాపరెడ్డి, పాత్రికేయులు అనుపురం లింబాద్రిగౌడ్, తమ్మిేట నరేష్, కాటిపెల్లి నారాయణరెడ్డి, కటికె రాజేశం, అధిక సంఖ్యలో మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# మహానంది ఉత్సవానికి గంగమ్మ "కరుణ"..!



**మహానంది, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం రాత్రి వర్షం కురిసిన విషయం తెలిసిందే. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహానంది క్షేత్రంలో కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించే క్రమంలో ఆలయ ప్రాంగణంలో వర్షం లేకపోవడం విశేషం. మహానంది ఆలయానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీనగరం గ్రామం వరకు వర్షం ఉండగా మహానంది పరిసరాల్లో వర్షం కురువకపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ విషయంపై పండితులు, అర్చకులతో పాటు స్థానికులు ఆసక్తిగా చర్చించుకున్నారు. దీప ఉత్సవ పూజ ఎలాంటి ఆటంకం లేకుండా జరగడం విశేషం.

# జగిత్యాల నియోజవర్గానికి చెందిన 4 గురికి 10లక్షల 25వేల రూపాయల ఎల్ ఓ సి ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం, నవంబర్ 05,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన పల్లపు సాత్విక్ హార్మోన్ డెఫిషియన్సీ తో బాధపడుతూ ఉండగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారి దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం 2లక్షల 75 వేల ఎల్ ఓ సి ని అందజేశారు, రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొదురుపాక కళావతి మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి నీ ,జగిత్యాల పట్టణ జెండా మైహేల కి చెందిన యండి మజీద్ కూతురు మజాబాతంకిన్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేలు,జగిత్యాల పట్టణ హనుమాన్ వాడ కి చెందిన నలువల రమేష్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు ఆక్సిజన్



కొరత లేకుండా ,ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది పెద్ద సిలిండర్, ఆక్సిజన్ పైపులు మాతా శిశు క్రిటికల్ కేర్ యూనిట్ కు అనుసంధానం చేశామని, నిరంతరం నియోజవర్గ అభివృద్ధి కి కృషి చేస్తామని, త్వరలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులకు దాదాపు టెండర్ ప్రక్రియ పూర్తిందని , రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహ గార్లు వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కూడా ఆహ్వానించి భూమి పూజ చేస్తానని తెలిపారు.

చాలా ఖర్చు తో కూడిన పలు వ్యాధులతో పాటు,అరుదైన వ్యాధులతో బాధ పడుతున్న జగిత్యాల కు చెందిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు., ఒక డాక్టర్ గా నన్ను గెలిపించిన జగిత్యాల నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధంగా కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు., గత 2023 కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కూడా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వచ్చిన తర్వాత ఆయన్ను కలవగా కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేశారన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విదంగా కృషి చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ తోట మల్లికార్జున్,ఖాజిం అలీ,సయ్యద్ గౌస్,మల్లేష్, రవి,సత్తిరెడ్డి,రామకృష్ణ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాలాల మండల కేంద్రం లో కార్తీక శోభ

## మండల కేంద్రం లోని నగరేశ్వరా దేవాలయం లో దీపాలు వెలిగించిన భక్తులు

## భక్తి శ్రద్ధలతో పాల్గొన్న మహిళలు, పిల్లలు





**యాలాల నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)..** వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లో కార్తీక శోభ సంతరించుకుంది. పవిత్ర కార్తీకమాసం సందర్బంగా కార్తీక పౌర్ణమి లో భాగంగా బుధవారం కార్తీక దీపోత్సవం భక్తి తో దీపాలు వెలిగించారు. ఈ సందర్బంగా భక్తులు శ్రద్ధతో దేవాలయం లో దీపాలను వెలిగించడం జరిగింది. మండల కేంద్రం లోని హనుమాన్ దేవాలయం, శ్రీ భవానీ మాత దేవాలయం లో, మరియు నగరేశ్వర దేవాలయం లో భక్తులు భక్తి శ్రద్ధలతో కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా దేవాలయం లోని హనుమంతుడికి, శివుడికి, భావానీ అమ్మ వారికి భక్తులు భక్తితో పూజలు నిర్వహించి దీపాలు వెలిగించడం జరిగింది.అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లక్ష్మీనారాయణ ఆచారి, పెండ్యాల శివకుమార్, వెంకట గిరి రాజు, పెండ్యాల సుదర్శన్, జంబుల నర్సిరెడ్డి, శేఖర్, మహేష్ మహిళలు, పిల్లలు, తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

# వీరులపాడు మండలంలో మెడికల్ కాలేజీ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలంఅల్లూరు, పెద్దాపురం, జయంతి గ్రామాల్లో మెడికల్ కాలేజీ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించ బడింది. నందిగామ మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ మొండితోక జగన్మోహనరావు, ఎంపీపీ కోటేరు లక్ష్మి, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, సీనియర్ నాయకులు ముత్తారెడ్డి ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పత్రాలపై సంతకాలు చేశారు.జగన్మోహనరావు మాట్లాడుతూ, వైఎస్ జగన్మో హనరెడ్డి పిలుపు మేరకు ప్రజలు ముందుకొచ్చి కోటి సంతకాల ఉద్యమంలో భాగమవడం సంతోషకరమని తెలిపారు. అలాగే, ప్రజావ్యతిరేక విధానాల పై పోరాటంలో వైఎస్ ఆర్‌సీపీ ప్రజల పక్షాన ఉంటుందని చెప్పారు.అతను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని వర్గాలను మోసం చేసినట్లు, రాష్ట్రాన్ని ఆరు నెలల్లోనే దివాళా తేల్చినట్లు, రైతుల పంటల నష్టపరిహారాన్ని సరైన విధంగా లెక్కించలేదని, ఉచిత పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీల ద్వారా రైతులను ఆదుకోలేదని పేర్కొన్నారు. గతంలో వైఎస్ జగన్మోహనరెడ్డి రైతులకు అందించిన భరోసా విధానాలు ప్రస్తుతం లేవని గుర్తుచేశారు.

# డేంజర్ జోన్ గా మారిన కొత్తబస్టాండ్ నడి రోడ్డు పెట్రోల్ బంక్

## -భద్రతా నిబంధనలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు విరుద్ధంగా

**జగిత్యాల జిల్లా నవంబర్05,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల పట్టణ%శీ% కొత్తబస్టాండ్ కూడలిలో నడి రోడ్డున గల సర్వే. న%శీ%.138 లో ఉన్న 20 గుంటల ప్రభుత్వ భూమి, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా అక్రమంగా ఎన్నో ఏళ్లుగా కబ్జా చేయడమే కాకుండా పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అయ్యింది. భద్రతా నిబంధనలకు విరుద్ధంగా

పెట్రోల్ బంక్ నడి రోడ్డుపై ఉండకూడదు. పెట్రోల్ బంకులు రోడ్డు పక్కన నిర్దిష్ట దూరంలో మరియు భద్రతా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయబడతాయి. ఇవి ట్రాఫిక్‌కు అడ్డుపడకుండా మరియు ప్రమాదాలను నివారించడానికి ఇలా చేస్తారు. నిబంధనలు: పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. ఇవి నివాస ప్రాంతాలకు మరియు ఇతర సున్నితమైన ప్రదేశాలకు ఒక నిర్దిష్ట దూరం దూరంలో ఉండాలి.భద్రత: పెట్రోల్ బంకులు అత్యంత సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలి. ఇంధనం నింపే ప్రక్రియ సురక్షితంగా ఉండేలా చూస్తారు.ట్రాఫిక్: పెట్రోల్ బంకులు రోడ్డుకు అడ్డంగా ఉండవు. రోడ్డుపై నిలిచిపోవడం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తుంది. అందుకే అవి రోడ్డు పక్కన నిర్దిష్ట స్థలంలో ఏర్పాటు చేయబడతాయి.పెట్రోల్ బంకుకు సంబంధించి



నిత్యము అనేక వార్తా పత్రికల్లో, వార్తా ఛానళ్లలో రావడం జరిగింది. దీనికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పందించి జగిత్యాల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ నేతృత్వంలోని విచారణ కమిటీని వేశారు.మున్సిపల్ భూమి ఆక్రమణపై పూర్తి విచారణ జరిపి నివేదికను అందజేయాలని

కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాజాగౌడ్‌ను కమిటీ చైర్మన్‌గా, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, అర్బన్ తహసీల్దార్ రాంమోహన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందనను సభ్యులుగా నియమించారు.

**భద్రతా ప్రమాణాలకు విరుద్ధం- ప్రజల ప్రాణాలకు ప్రమాదం**
పెట్రోల్ బంకు వల్ల పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అయిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుని, పెట్రోల్ బంకును అక్కడినుండి తక్షణమే తీసివేసి ఆ ప్రభుత్వ భూమిని కాపాడి, ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలని జగిత్యాల జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, నాయకులు, ప్రభుత్వ ఆస్తిని కాపాడే హక్కు ప్రతీ ఒక్కరీ భాద్యత అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను కోరడం జరిగింది.

# మహా వైభవం...జ్వాలా తోరణం

## - కన్నులపండుగగా కోటి దీపోత్సవం -- జ్వాలా తోరణం దర్శనం...సకల పాప హరణం

**మహానంది, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్)**
కార్తీక పౌర్ణమి సందర్భంగా మహానంది క్షేత్రంలో బుధవారం రాత్రి జ్వాలా తోరణం, కోటి దీపోత్సవం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జున శర్మ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు వనిపెంట జనార్ధన శర్మ, మూలస్థానం శివశంకర శర్మ, వేద పండితులు నాగేశ్వర శర్మ, శాంతారామ్ భట్, హనుమంత శర్మ, అర్చకులు ముందుగా శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులకు పూజలు చేశారు. మహానందీశ్వర స్వామి వారి సన్నిధి నుంచి మహా జ్యోతిని మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య తీసుకొని వచ్చి స్థానిక చిన్న కోనేరు వద్ద గంగాదేవికి దశ విధ హారతులు సమర్పించారు. నంద్యాల జిల్లా మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజా దంపతులు, ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, పండితులు జ్వాలా తోరణం వెలిగించారు. వేలాది మంది భక్తులు జ్వాలాతోరణం కనులారా తిలకించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. జ్వాలాతోరణం వెలిగించే సమయంలో ఓం నమో మహానందీశ్వరాయ, శ్రీ కామేశ్వరీ దేవి మాతాకి జై అంటూ భక్తులు ప్రణమిల్లారు. అనంతరం అక్కడి నుంచి ఆలయ







ప్రాంగణం లోని సాంస్కృతిక కళా వేదిక వద్దకు చేరుకుని స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను కొలువు చేసి విశేష పూజలు చేపట్టారు. అక్కడే వేలాదిమంది భక్తులు కోటి దీపోత్సవం పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీపాలు వెలిగించి కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్ళు తెరిపించిన చేవెళ్ల బస్సు ప్రమాదం

## పరిహారం చెక్కుల పంపిణీ కి హడావిడిగా గుంతల రోడ్డు కు తాత్కాలిక మరమ్మత్తులు




**యాలాల. నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా లోని యాలాల మండల కేంద్రం లోని లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తా నుండి యాలాల మండల కేంద్రం వరకు గల రోడ్డు పరిస్థితి. సోమవారం చేవెళ్ళ మీర్జాగూడ దగ్గర జరిగిన సంఘటన తరువాత అక్కడికి వచ్చిన ప్రజా ప్రతినిధులకు ప్రజల నుండి మృత్తుల బంధువుల నుండి ఎదురైన చేదు అనుభవం వారికి గుణపాఠం నేర్పలేదు. అయితే చేవెళ్ళ సంఘటన లో యాలాల మండలానికి చెందిన 6 గురు చనిపోయారు. ఈ సంఘటన మండల ప్రజలకు తాండూర్ నియోజకవర్గం ప్రజలను దిగ్భ్రాంతిని కలిగించింది. దీంతో మరణించిన కుటుంబాలను నాయకులు పరామర్షించారు. దీంతో బుధవారం ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు పరిహారం అందించడం జరిగింది. అయితే ఈ పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరూ హాజరయ్యారు. అయితే ఇక్కడో విషయం గ్రహించాలి ఇక్కడ మండల ప్రజల నుండి చాలా రోజుల నుండి ఈ రోడ్డును బాగుచేయాలని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, కమ్యూనిస్టులు ఎందరో ఎన్నో విజ్ఞప్తులు చేశారు. అయిన స్పందించని ప్రభుత్వం. ఈ రోడ్డు ప్రయాణం నరక యాతన అని ప్రతీ రోజు ఒక రిద్దరు ప్రమాదానికి గురయ్యేవారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం నాడు పరిహారం చెక్కుల పంపిణీకి వస్తున్నటువంటి ప్రజాప్రతినిధులకు అధికారులకు ఒక భయం పట్టుకుంది. దీంతో హడావుడిగా మంగళవారం నాడు సాయంత్రం జేసిబితో రోడ్లను చదును చేసి బుధవారం ఉదయం కంకరతో గుంతలను అక్కడక్కడ తాత్కాలికంగా పూడ్చి వేశారు. దీంతో వాహనదారులు రోడ్డును చదును చేస్తూ ఉంటే నవ్వుకుంటూ వెళు తున్నారు. తాత్కాలి కంగా కాకుండా పర్మినెంట్ గా మంచిగా రోడ్డును వేయాలని కోరుతున్నారు.




# ప్రభుత్వం పంట నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి

### :-టీ.వెంకటేశ్వరరావు(ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు), డి.స్వామన్న(కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి)

**పాములపాడు నవంబర్ 5 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోఇటీవల కురిసిన మెంథ భారీ తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.స్వామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నెమలి వెంకట రెడ్డి సిపిఎం పార్టీ ఆఫీసులో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టీ.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.స్వామన్న లు మాట్లాడుతూ మండలంలో 14 గ్రామపంచాయతీలలో తొమ్మిది మజారా గ్రామాలు ఉంటే కేవలం 7 గ్రామపంచాయతీలకు చెందిన రైతులకు నష్టపరిహారం ప్రకటించడం మిగతా గ్రామాల రైతులకు ఎందుకు ప్రకటించలేదని వారు అధికారులను ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ నుంచి మొదట్లో వర్షాలు పడక వేసిన పంటలు దున్నివేయడం జరిగిందనీ. మళ్లీ తర్వాత వేసిన మొక్కజొన్న సోయాబీన్, ఉల్లి, మిరప పంటలకు అధిక వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అతివృష్టి, అనావృష్టి ప్రకృతితో పోరాడుతూనే రైతులు కౌలు రైతులు పండించిన మొక్కజొన్న పంటకు సరైన గిట్టుబాటు, మద్దతు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు పంటల బీమా పథకం ఉండి ఉంటే ఇబ్బందులకు గురయ్యేవారు కాదన్నారు. అలాగే మొక్కజొన్న క్వింటాకు- 2400/- రూపాయలు మద్దతు ధర ఉంటే ప్రైవేటు వ్యాపారస్తులు కేవలం 1750/- కొంటున్నారని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే మార్క్ పెడ్ ద్వారా మండల కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పంట నష్టపరిహారం అంచనా వేయడంలో వ్యవసాయ అధికారులు విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే రవి సీజన్లో అన్నదాతలకు ఉచితంగా సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని, అలాగే రుణమాఫీ కూడా చేయాలని కోరారు. పాములపాడు మండలంలోని, అన్ని గ్రామాలలో నష్టపరిహారం క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యే లు, ఎంపీ లు, రాష్ట్ర మంత్రులు జోక్యం చేసుకుని రైతులకు పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మేకల రాజు, రంగస్వామి, పరమేష్,, రైతులు శ్రీను, రాజన్న పాల్గొన్నారు




# క్వారీ గుంట వద్ద నిల్వ మురుగు నీరు

## ప్రజల తీవ్ర ఇబ్బందులు పట్టించుకోని అధికారులు నాయకులు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
మెంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా నందిగామ పట్టణంలోని 18వ వార్డు క్వారీ ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలు నేటికీ మురుగు నీటితోనే జీవనం సాగిస్తున్నారు. ఈ నీటిని తక్షణమే తొలగించాలని సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్ అక్కడి ప్రజలు డిమాండ్ చేశారు. బుధవారం నందిగామ ఉమా కాలనీ ఫేజ్ ప్రాంతంలోని క్వారీ గుంటల వద్ద నివసిస్తున్న 15 కుటుంబాలను సిపిఎం నాయకులు పరామర్శించారు. మురుగు నీరు తొలగించాలని బాధితులతో కలిసి ఆందోళన నిర్వహించారు. గత నెల 27, 28 తేదీల్లో కురిసిన వర్షాల వల్ల ఈ కుటుంబాల ఇళ్లు నీట మునిగి, జీవనోపాధి దెబ్బ తిన్నట్లు తెలిపారు. “ఇప్పటికీ నీరు బయటకు పోయే మార్గం లేక మురుగు నీరు ఇళ్లలో నిల్వగా ఉంది. పాములు, జెర్రిపోతులు తిరుగుతున్నాయి. చిన్నపిల్లలు సైతం మురుగు నీటిలోనే నడుస్తున్నారు. రాత్రివేళ దోమల విజృంభణతో పాటు దుర్గంధం కూడా ప్రజల్ని తీవ్రంగా వేధిస్తోంది,” అని గోపాల్ అన్నారు. ప్రజలు సొంత ఖర్చుతో మోటార్లు ఏర్పాటు చేసుకుని నీటిని తోడే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. “ఓట్లు అడగడానికి మాత్రమే నాయకులు వస్తారు, కానీ ఇలాంటి సమయంలో ఎవరూ మన వైపు చూడటం లేదు,” అని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. “మున్సిపల్ అధికారు లు తుఫాన్ రోజు మాత్రమే హడావుడి చేశారు. తర్వాత ఒక్కరైనా వచ్చి పరిస్థితి పరిశీలించలేదు. ఇప్పటికైనా మురుగు నీటికి మార్గం కల్పించి ప్రజల ప్రాణాలను కాపాడాలి,” అని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గోపి నాయిక్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

## మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు

## ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ



**న్యూఢిల్లీ,నవంబర్ 5 రిపబ్లిక్ న్యూస్:-):** బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

---------------

# దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన


## పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ



**అమరావతి,నవంబర్ 5 రిపబ్లిక్ న్యూస్:-** ):ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. ఈరోజు (బుధవారం) బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ - ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ÷-లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ - ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్‌లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

# గవర్నర్ జస్టిస్ నజీర్‌కు లా డాక్టరేట్

## అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు



**అమరావతి,నవంబర్ 5 రిపబ్లిక్ న్యూస్:-** కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శు భాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ఎక్స్ ఖాతాకు గవర్నర్ ఏపీ అంటూ ట్యాగ్ చేసి.. ఈ పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్ పని చేశారు. ఆ పదవి నుంచి రిటైర్ అయిన తర్వాత ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు.

# పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

## సముద్రతీరంలో సాగరహారతి పట్టిన మంత్రికొల్లు

**విజయవాడ,నవంబర్ 5 రిపబ్లిక్ న్యూస్:-**కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటున్నారు.

## టిడిపిపత్తికొండ మండల అధ్యక్షుడిగా మరొకసారి అవకాశం ఇచ్చిన పత్తికొండ ఎమ్మెల్యేకునా ధన్యవాదాలు

### -కడమల సుధాకర్





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం నాడు,మండల అధ్యక్ష పదవి మరొకసారి నాకు అందించినందుకు, నాపై నమ్మకం ఉంచినందుకు గౌరవనీయులైన మా ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ కుమార్ అన్న కి ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ పదవిని ఒక బాధ్యతగా స్వీకరించి, పార్టీ ఆశయాలకు అనుగుణంగా, పత్తికొండ ప్రజల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ కుమార్ నాయకత్వంలో మరోసారి పనిచేసే అవకాశం దక్కినందుకు గర్వపడుతున్నాను.

నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, మరియు నా కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు.మీ అందరి ఆశీస్సులు, సహకారం నాకు ఎల్లప్పుడూ అవసరం. మీ అందరి ప్రేమాభిమానాలకు నేను సదా రుణపడి ఉంటాను.కడవల సుధాకర్మండల అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ, పత్తికొండ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేసేందుకు నాకు అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదాలు

## పత్తి రైతులను కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వాలి

### - సిపిఐ డిమాండ్



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం స్థానిక చంద్రా రాజేశ్వరావు భవన్ సిపిఐ కర్నూలు నందు పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనం పత్రికలు విడుదల చేయడం జరిగింది,

ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 18 19 తేదీల్లో ఆదోనిలో జరుగు పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళన కార్యక్రమ నికి జిల్లావ్యాప్తంగా పత్తి రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని మాట్లాడుతూపత్తి పండిస్తున్న రైతుల సమస్యలు బాధలు అనేకమని అందులో భాగంగా ఈ సంవత్సరం తుఫానుల వలన కురిసిన అధిక వర్షాల వలనరాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన అతివృష్టి కారణంగా పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది మంది రైతులు పెట్టుబడి పెట్టిన ఖర్చులు రాక నష్టాలను ఎదుర్కొంటున్నారు అని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్రవ్యాప్తంగా రైతుల తరపున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తోంది అని రైతుల నుండి( సిసిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాద్వారా పత్తి క్వింటాలకు ?12,000 ధరతో పత్తి మొత్తం కొనుగోలు చేయాలి, ఎలాంటి షరతులు పరిమితులు లేకుండా రైతు పండించిన మొత్తం పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని నవంబర్ 18, 19 తేదీల్లో ఆదోనిలో పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనం నిర్వహించబడనుంది. ఈ సమ్మేళనానికి రాష్ట్రవ్యాప్తంగా రైతు సంఘం నాయకులు, రైతులు ఈ సమావేశంలో పాల్గొని రైతు సమస్యలపై చర్చించనున్నారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్.పి.ఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి సి మహేష్ కల్లూరు మండల రైతు సంఘం కార్యదర్శి బి రాముడు అధ్యక్షులు పెద్దటేకూరు పుల్లన్న దొడ్డిపాడు భాష ప్రజానాట్యమండలి నాయకులు డప్పు మాణిక్యం నాగలక్షమ్మ వారుపాల్గొన్నారు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు

## యాగంటి క్షేత్రంలో “కార్తీక పౌర్ణమి” సందర్భంగా ఆకాశ జ్యోతి వెలిగించిన కాటసాని దంపతుల కుటుంబ సభ్యులు





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు,నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలం లోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వైయస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ మరియు యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి ఆయన సతీమణి రూపాశ్రీ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో క్షేత్రానికి ఎగువన ఎర్రలమల పర్వత గిరుల్లో శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ దాతల సహకారంతో స్థూపంవద్ద ఆకాశమహాదీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి బుధవారం అఖండ జ్యోతి వెలిగేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అరుణాచలంలో పౌర్ణమి బుధవారం నాడున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో అలాంటి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.ప్రధానంగా ఖండ జ్యోతిని వెలిగించేందుకు 1250 కేజీల ఆవు నెయ్యితో 800 మీటర్ల దీపపువత్తితో అఖండ జ్యోతి వెలిగించడం జరిగింది.అని అన్నారు. కార్తీక పౌర్ణమి యాగంటి క్షేత్రానికి విచ్చేసే భక్తులు అఖండ జ్యోతిని దర్శించుకుని ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలని కాటసాని రామ్ భూపాల్ రెడ్డి కోరారు.మహా దీపోత్సవం కార్యక్రమంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకుడు గణపతి నాయన, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పాణ్యం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఓర్వకల్ ఎంపీడీవో అనసూయ



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 5,(రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు ఎంపీడీవో గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అనసూయ పాణం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఓర్వకల్లు మండల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు ఏ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తాను

## సేవా కార్యక్రమాల ద్వారా నిజమైన సంతృప్తి



**మహానంది, నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది సమీపంలోని నల్లమలలో ఉన్న చెంచులక్ష్మి గిరిజన గూడెంలో నివసిస్తున్న గిరిజనులకు జబర్దస్త్ నటి సాయిలేఖ భోజనాలను ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి కావడంతో సేవా కార్యక్రమంలో భాగంగా తన వంతుగా వంద మందికి భోజనాలు అందించామని ఆమె తెలిపారు. నల్లమలలోని చెంచు గిరిజనులకు భోజనాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.



## మహానందికి కార్తీక పౌర్ణమి శోభ

### భక్తజన సందడి







**మహానంది, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్)**
కార్తీకమాసం, పౌర్ణమి కావడంతో మహానంది ఆలయం భక్త జనంతో కిటకిటలాడింది. వేలాది మంది భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు సందడిగా కనిపించాయి. కార్తీక మాసం నెల రోజులు అంతా ఒకటైతే పౌర్ణమి రోజుకు ఎంతో విశిష్టత ఉంటుంది. అందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులు రుద్రగుండం, బ్రహ్మగుండం, విష్ణుగుండం కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఆర్జిత సేవా టికెట్ల ద్వారా శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ముందు భాగంలో ఉన్న నంది విగ్రహం, రుద్రగుండం కోనేరు వద్ద ఉన్న నంది స్తూపం, నాగుల కట్ట ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## శభాష్ “ఫ్రెండ్స్”...!

### - భక్తుల సేవలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

### - భక్తుల ఆకలి తీరుస్తూ మన్ననలు పొందుతున్న యువకులు



**మహానంది, నవంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్)**
వారంతా స్నేహితులు. ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో ఉంటూ జీవనోపాధి పొందుతున్నారు. అయితే మహానంది క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక మాసంతో పాటు ఇతర ఉత్సవ వేడుకల్లో ఆలయానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తూ భక్తుల చేత మన్ననలు పొందుతున్నారు. అందులో భాగంగా మహానందిలో బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గరుడ నంది ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసి వారి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ మహానంది ఆలయానికి కార్తీక మాసంలో వేలాది మంది భక్తులు వస్తూ ఉంటారని తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.






## అనాధ పిల్లలకు అన్ని విధాలుగా అండగా ఉంటా.

### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### చేవెళ్ళ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 7 లక్షల చెక్కుల పంపిణీ







**యాలాల.. నవంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
.చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కటుంబాలను బుధవారం తాండూర్ ఎమ్మెల్యే మరియు ఆర్ టీసీ అధికారులు కలిసి పరామర్శించి పరిహారం చెక్కులను అందజేశారు. ఇందులో ముందుగా యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట బందెప్ప, కురుగుంట లక్ష్మీ దంపతులు మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి, ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ.7 లక్షలు, ఇద్దరికి గాను రూ.14 లక్షల విలువ గల చెక్కులను అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅనాథలైన ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యత నాదని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి కట్టిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చాడు.అలాగే లక్ష్మీనారాయణ పూర్ కు చెందిన గుర్రాల అఖిలా రెడ్డి మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రభుత్వం తరపున 7 లక్షల చెక్కు అందజేశాడు. మరియు పేర్కంపల్లి గ్రామానికి చెందిన తనూష, సాయిప్రియ, నందిని మృతి చెందడం తో వారి ఇంటికి వెళ్లి వారికి ఒక్కొక్కరికి 7 లక్షల చొప్పున ముగ్గురికి 21 లక్షల విలువ గల చెక్కులను అందజేశాడు. ఈ సందర్భంగా వారి తండ్రి శోక తప్త హృదయ తో రెండు నెలల్లో ఉద్యోగాలకు వెళ్ళేవారని ఇవి వారు నాకిచ్చేజీతాలు అని అన్నప్పుడు అక్కడ ఉన్నా వారి కళ్ళల్లో నీరు తిరిగినాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్టీసీ ఆర్. ఏం. శ్రీలత, దీప్యూటీ ఆర్. ఏం. సరస్వతి, యాలాల తహసీల్దార్ వెంకట స్వామీ, ఆర్. ఐ. శివ చరణ్,ఇంచార్జ్ ఎంపీవో ఆనంద్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, మండల పార్టీ బీ. సీ. సెల్ అధ్యక్షులు అమృతయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డైరెక్టర్ లు మొగులయ్య, శ్రీనివాస్, సంగేమ్ హన్మంతు, చంద్ర శేఖర్ గౌడ్, యువజన నాయకుడు వీరేశం, కాంగ్రెస్ నాయకులు అభిమానులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.